ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక


APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 210 | సోమవారం 16-03-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-





## మోగిన ఎన్నికల నగారా

- తమిళనాడు, కేరళం, పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికలకు ఇసి షెడ్యుల్ విడుదల
- పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతలు
- మిగిలిన రాష్ట్రాల్లో ఒకే విడతలో పోలింగ్
- ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఉప ఎన్నిక

న్యూఢిల్లీ

దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు, కేరళం, పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి ఎన్నికల షెడ్యూల్

-మిగతా 2 లో

## మతసామరస్యంతోనే రాష్ట్ర అభివృద్ధి

**అందరం కలిసుందాం మతసామరస్యాన్ని పెంపొందిద్దాం**

- ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు తగిన ప్రాధానత్య ఇస్తున్నాం
- మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు
- అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకెళ్దాం
- ఇఫ్తార్‌విందులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

సోదరభావంతో మనమందరం కలిసిమెలిసి ఉందామనీ, మతసామరస్యాన్ని పెంపొందించుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రంజాన్ అంటే కేవలం పండుగే కాదనీ, ఆత్మశుద్ధి చేసుకునే సమయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆదివారం సాయంత్రం ఎల్‌బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ

**మైనార్టీల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**



-మిగతా 2 లో



## నేటి నుంచి అసెంబ్లీ

- ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్
- 20న రాష్ట్ర బడ్జెట్

హైదరాబాద్

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. రెండు రోజులపాటు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించనున్నారు. 20న డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. శాసనమండలిలో ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. అనంతరం బడ్జెట్ పద్దులపై చర్చించనున్నారు.

**నిర్వహణ, వసతులు. భద్రతా ఏర్పాట్లు పూర్తి**


అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అసెంబ్లీ నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఆదివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావేశమయ్యారు. మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండలి కార్యదర్శి వి.నరసింహా చార్యులు, శాసనసభా కార్యదర్శి రేండ్ల తిరుపతి, సీఎస్ రామకృష్ణారావు తోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

-మిగతా 2 లో

## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్/హైదరాబాద్ / సామాజిక తెలంగాణ న్యూస్/ మార్చి 15**

మండలంలోని మధులై తండాలో ఆదివారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లును తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ప్రారంభించారు.వారిని లబ్ధిదారుడి కుటుంబం ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, మరిన్ని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,గ్రామ సర్పంచ్ చందర్ పవార్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,సీనియర్ నాయకులు జుబేర్ పటేల్,భీమ్ సింగ్ పవార్,విఠల్ పవార్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నం లో ఘనంగా ఇఫ్తార్ విందు.


**పాల్గొన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**




**ఇబ్రహీంపట్నం /సామాజిక తెలంగాణ న్యూస్ మార్చ్ 15**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఏ బ్లాక్ ముస్లిం మైనారిటీ సోదరులకు ఎన్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం సహనం, సేవాభావం, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవిస్తే సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు. పేద ప్రజలకు సహాయం చేయడం, అవసరమైన వారికి చేయూత అందించడం రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని పేర్కొన్నారు.

అనంతరం అక్కడి ప్రజలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముస్లిం సోదరుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక మరియు సౌహార్ద వాతావరణంలో జరిగింది.



## ఇంటర్మీడియట్‌లో భారీ మార్పులు

**హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ మార్చ్ 15**

విద్యా రంగంలో వచ్చే ఏడాది నుంచి సరికొత్త మార్పులు తేబోతున్నామని, దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ విధానాన్ని రద్దు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇకపై నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకే గొడుగు కిందకు తెస్తామని, 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్' అనే నూతన విధానాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. డ్రాప్ అవుట్స్‌ను తగ్గించడానికి ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉచితంగా లేదా 50 శాతం రాయితీతో రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. కూలీ పనులకు వెళ్లే పేదల పిల్లల కోసం ఉదయం పూట పాలు, నాణ్యమైన బ్రేక్ ఫాస్ట్‌తో పాటు మధ్యాహ్నం ఆరోగ్యకరమైన భోజనం పెడతామని చెప్పారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న డాక్టర్లు విధిగా ఏడాదిలో నెల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా సేవలు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కొండాపూర్‌లో మెడికవర్ హాస్పిటల్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ విధానం వల్ల కార్పొరేట్ వైద్యులకు ఉన్న అపార అనుభవం పేదలకు అందుతుందని, ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముప్పై లక్షల కుటుంబాలకు లబ్ది పొందానున్నారు.

## శంకర్ దాదా.. జిందాబాద్..

- ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా పట్టణంలో భారీ ఊరేగింపు..
- షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందెమోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమం..
- చౌరస్తాలో ఎమ్మెల్యేకు గజమాలతో సత్కారం..



**షాద్నగర్ /సామాజిక తెలంగాణ న్యూస్ /మార్చ్ 15**

శంకరన్న జిందాబాద్.. జై జై శంకరన్న.. అన్న నినాదాలతో షాద్ నగర్ పట్టణ కూడలి మార్మోగింది.. నేతలు, కార్యకర్తల ఉత్సాహం మిన్నంటింది.. జననేతగా, తమ ఘననేతగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను భావించే నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి పట్టణ కూడలిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. అనంతరం అక్కడి నుంచి భారీ ఊరేగింపు నిర్వహించారు. ఎమ్మెల్యే వాహనం మీద ఎక్కి అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. నేతలు, కార్యకర్తలే తన బలమని ప్రజల దీవెనలు ఉన్నంతకాలం అందరికీ అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, రఘు, చెంది తిరుపతిరెడ్డి, మాధవులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ఖబడ్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా



- బిఆర్ఎస్ నాయకుల డ్రగ్స్ పార్టీ వ్యవహారంపై మండిపడ్డ
- యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి
- కేటీఆర్ మరియు పైలట్ రోహిత్ రెడ్డిల దిష్టిబొమ్మ దగ్ధం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు...

**ఏల్ బి నగర్ /హైదరాబాద్ / సామాజిక తెలంగాణ న్యూస్ /మార్చ్ 15**

మొయినాబాద్ ఫామ్ హౌస్ లో డ్రగ్స్ పార్టీ కేసు వ్యవహారంలో బిఆర్ఎస్ నాయకుల పేర్లు తెర పైకి రావడం సిగ్గుచేటు అంటూ... నేడు గాంధీ భవన్ లో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది... బిఆర్ఎస్ నాయకులే అని మండిపడ్డారు... ప్రతిపక్ష నాయకులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాల్సింది

-మిగతా 2 లో

# మతసామరస్యంతోనే రాష్ట్ర అభివృద్ధి

మొదటి తరువాయి

సలహాదారులు షబ్బీర్ అలీ,సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి ,అసదుద్దీన్ ఒవైసీ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మత పెద్దలు జామియా నిజామియా అమీర్ మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్ సాహెబ్, మౌలానా ముఫ్తీ సయీద్ సాదిఖ్ మొహియుద్దీన్, మౌలానా రిజ్వాన్ ఖురేషి (మక్కా మస్జిద్ ఖతీబ్), మౌలానా హఫీజ్ పీర్ ఖాలిక్ అహ్మద్ సబీర్, మౌలానా ముఫ్తీ గియాస్ అహ్మద్ రషాది, మౌలానా సయ్యద్ నిసార్ హుస్సేన్, మౌలానా ఖాలిద్ సైఫుల్లా రెహ్మానీ, డా. అహ్సన్ అలీ హమూమీ, సయ్యద్ సాదతుల్లా హుస్సైనీ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..మైనార్టీల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ముస్లింలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. అజహరుద్దీన్‌కు మంత్రి పదవి, సీనియర్ నేత షబ్బీర్ అలీకి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవులు ఇచ్చామనీ, ఎనిమిది మంది మైనార్టీ నేతలకు కార్పొరేషన్ చైర్మెన్ పదవులు ఇచ్చామని వివరించారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ, బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు తగిన ప్రాధానత్య ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రతి కార్యక్రమంలో మైనార్టీలకు సింహ భాగం ఇస్తున్నామని తెలిపారు. మైనార్టీ, మెజార్టీ అనే తేడా లేకుండా అంతా కలిసిమెలిసి దేశాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ హయాంలో మైనార్టీలకు కాంగ్రెస ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్లు కేటాయించడం వల్ల ఎంతో ముస్లిం పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని గుర్తుచేశారు. మీ ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారనీ, అప్రమత్తంగా ఉంటూ కలిసి మెలసి తెలంగాణ ను ముందుకు తీసుకెళ్దామని పిలుపు నిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీనిచ్చారు.

## నేటి నుంచి అసెంబ్లీ

మొదటి తరువాయి



అనంతరం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సభలు సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహాయ, సహకారాన్ని అందిస్తామన్నారు. సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామని చెప్పారు.


## ఖబద్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా

మొదటి తరువాయి

పోయి మత్తులో మునుగుతూ జల్సా లకు తేర లేపడంతో రాష్ట్ర ప్రజలందరూ ముక్కున వేలేసుకుంటున్నారని ధ్వజమెత్తారు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారిద్యంలో ప్రజా ప్రభుత్వంలో డ్రగ్స్ రహిత రాష్టంగా మార్చడమే మా లక్ష్యమని తెలిపారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మరియు జిల్లా,నియోజకవర్గం, డివిజన్ ల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## నయన మనోహరంగా నగర సంకీర్తన

జహీరాబాద్, సామజిక తెలంగాణ ప్రతినిధి,మార్చ్ 8:



జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించిన 197 వ నగర సంకీర్తన నయన మనోహరంగా జరిగింది. జహీరాబాద్ పట్టణంలోని దత్తగిరి కాలనీలో శ్రీ కృష్ణ కీర్తనలతో శోభాయాత్ర జరిపిన అనంతరం ఆ కాలనీలో లోని పంచముఖి హనుమాన్ మందిరంలో శ్రీ రామ, శ్రీ కృష్ణ, పాండురంగస్వామి,వీర హనుమాన్ కీర్తనలు ఆలపించారు. సంకీర్తన బృందం ఆలపించిన కీర్తనలకు భక్తులు తన్మయత్వంతో నృత్యం చేశారు. సాంప్రదాయ దుస్తులను ధరించి, నుదుటన తిలకం దిద్దుకున్న భక్తుల శోభాయాత్ర మూలంగా దత్తగిరి కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా చిన్నారులు చేసిన భక్తి కేరింతలు కన్నుల విందు చేసింది. ఈ సందర్భంగా స్థానిక ఆశీర్వాద్ గ్రానైట్ అండ్ మార్బుల్స్ యజమాని షిర్వి కైలాష్ ప్రసాద వితరణ జరిపారు.

### హుగ్గెల్లి లోనూ ఘనంగా పల్లె సంకీర్తన

జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. గ్రామస్థులంతా సాంప్రదాయ దుస్తులు ధరించి కృష్ణ భక్తి గీతాలను ఆలపిస్తు శోభయాత్ర జరిపారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం శోభయాత్ర ప్రారంభమై గ్రామ ప్రధాన కూడళ్ళ మీదుగా జాతీయ రహదారిని చేరుకొంది.

# మోగిన ఎన్నికల నగారా

మొదటి తరువాయి

విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తోందని ఇసి తెలిపింది. అసోం, కేరళం, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. పశ్చిమబెంగాల్‌లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. అదే రోజు ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది స్థానాలకు జరిగే ఉప ఎన్నిక ఫలితాలు కూడా వెల్లడిస్తారు.

**ముగియనున్న అసెంబ్లీల పదవీకాలం**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ పదవీకాలం మే 7తోనూ, తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం మే 10తో ముగియనున్నాయి. కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ పదవీకాలం మే 15తో ముగియనుంది. అసోం అసెంబ్లీ పదవీ కాలం మే 20తోనూ, కేరళం అసెంబ్లీ పదవీకాలం మే 23తో ముగియనున్నాయి. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఇసి పూర్తి చేసింది. క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు.

**ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు**

దేశంలోని ఆరు రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యుల్ విడుదల చేసింది. పోండా (గోవా), ఉమ్రేత్ (గుజరాత్), బాగల్ కోట్, దావణగెరె సౌత్ (కర్ణాటక), రాహురి, బారామతి (మహారాష్ట్ర), కొరిడాంగ్ (నాగాలాండ్), ధర్మనగర్ (త్రిపుర) నియోజకవర్గాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఇందులో కర్ణాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఏప్రిల్ 9న, గుజరాత్, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది.

# ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి ఈద్ ముబారక్ తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవులపల్లి రవి కిరణ్

మార్చి 15 ఎస్ ఆర్ నగర్ (సామాజిక తెలంగాణ

రంజాన్ సందర్భాన్ని పురస్కరించుకొని బీకేగూడలో మసీదు ప్రాంగణంలో డాక్టర్ కోటా నీలిమ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవులపల్లి రవికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందును నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు రాహుల్ హాజరయ్యారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూరాలు పండ్లను తినిపించారు ముస్లిం సోదరులు రాహుల్ దేవులపల్లి రవికిరణ్ కు శాలువాలతో ఘనంగా సన్మానించారు దేవులపల్లి రవి కిరణ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయటం మాకు చాలా సంతోషాన్నిచ్చిందని ఈ కార్యక్రమంలో సుమారు 600 మందికి పైగా పాల్గొన్నారు తెలిపారు, ఈ సందర్భంగా దేవలపల్లి రవి కిరణ్ మాట్లాడుతూ ముందుగా అందరికీ ఈద్ ముబారక్ తెలిపారు



ముస్లిం మైనారిటీలకు ఎటువంటి కష్టం వచ్చినా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని డాక్టర్ కోటా నీలిమ సనత్ నగర్ నియోజకవర్గం ప్రజలను తన సొంత కుటుంబం లాగా చూసుకుంటుందని కులమతాలకు తావు లేకుండా అందరూ ఒక తాటిపై ఉండాలనేదే ఆమె కోరికని అన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 600 మందికి పైగా ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషం ఇచ్చిందన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేకే, గోదాస్ నవీన్ కుమార్, వినోద్ కుమార్, బ్రహ్మయ్య, బాబురావు, మోహన్ దివాకర్, ముత్తు, కాంగ్రెస్ సీనియర్ మహిళలు అనిత, అండాలు, దేవి, కమర్, అశ్విని ఎండి యూసఫ్ ఉద్దీన్ ఖాద్రి , బికె కూడా ముస్లిం బస్తి ప్రెసిడెంట్ ఎండి నజీర్ ఉద్దీన్ ఖాద్రి, ఎండి ఫరీద్ దిన్ అర్ఫత్, ఎండి షబ్బీర్ అలీ సయ్యద్ మొహసిన్, షేక్ ఇంతియాజ్, ఎస్ ఎం షరీఫ్ ఉద్దీన్ అజీమ్,

# పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యం

## -రొయ్యూరు సర్పంచు కావిరి అర్జున్

ఏటూరునాగారం/సామాజిక తెలంగాణ న్యూస్ /మార్చి15

గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని రొయ్యూర్ సర్పంచ్ కావిరి అర్జున్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏటూరునాగారం మండలంలోనీ రొయ్యూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచు కావిరి అర్జున్ మాట్లాడుతూ గ్రామాలు,పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుధ్య కార్మికులు నిరంతరం కష్టపడుతున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే నిజమైన సేవకులు పారిశుధ్య కార్మికులేనని కొనియాడారు. సమాజ ఆరోగ్యం, పరిశుభ్రత కోసం వారు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజాపాలన ప్రగతి



ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో పారిశుధ్య కార్మికుల సేవలు మరింత కీలకమని అన్నారు. సమాజం వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ కావిరి అర్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రాపాల్గొన్నాస్థానికులు గ్రామ సిబంది కారోబార్ గజ్జల శంకర్ ఆకుదారి రమేష్ దోంగిరి రాంబాబు మంతెన గట్టయ్య సిక్కల వరలక్ష్మి ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండగొర్ల తిరుపతి గజ్జల అంకుల్ మాజీ వార్డు సభ్యులు కొండగొర్ల నరసింములు ఆశవర్కర్లు రాజాలక్ష్మి రమాదేవి గ్రామస్తులు సోదరి సుధాకర్ మూలకాల సాంబయ్య మోతే బాబు కొయ్యల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ కు అపూర్వ ఆదరణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూదలపు సాయిబాబా చౌదరి.

కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

కేపిహెచ్బి కాలనీ సిక్స్త్ పేస్ సీనియర్ సిటిజన్ బిల్డింగ్ నందు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో కెపిహెచ్బి కాలనీ కీర్తిశేషులు మందలపు రోజా రాణి జ్ఞాపకార్థం రోజా రాణి భర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరానికి సుమారుగా 300 మంది స్త్రీ పురుషులు పాల్గొని స్క్రీనింగ్ చేయించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత ఒకటిన్నర సంవత్సరంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సహకారంతో కేపీహెచ్బీ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఎన్నో మెడికల్ క్యాంప్ నిర్వహించారని ప్రజా ఆరోగ్య విషయంలో ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు క్యాన్సర్ మహమ్మారి పెద్ద ఎత్తున విరుచుకుపడుతుందని దానిని అరికట్టాలంటే ప్రాథమికంగా క్యాన్సర్ క్లీనింగ్ ద్వారా తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు రాబోయే



రోజుల్లో కూకట్పల్లి నియోజకవర్గం అంతట బసవతారకం వారి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించే విధంగా చర్యలు తీసుకుంటారని తెలియజేశారు, ఈ సందర్భంగా సాయిబాబు చౌదరి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారి పెరుగుతుందని ,మారుతున్న మన జీవన విధానాల వల్ల ప్లాస్టిక్ మన జీవితంలో భాగం అయినందువల్ల క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తుందని, దానిని నివారించాలి అంటే స్క్రీనింగ్ ద్వారా మనం ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని ఒకవేళ క్యాన్సర్ లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే డాక్టర్ సూచనల మేరకు మందులు వాడితే తగ్గిపోతుందని అంతేకాకుండా, క్యాన్సర్ రాకుండా 15 సంవత్సరాల వయసు నుంచి 35 సంవత్సరాల వయసు వరకు ప్రివెంటు వ్యాక్సిన్స్ ఉన్నాయని అవి వేయించుకోవడం ద్వారా గా క్యాన్సర్ రాకుండా అరికట్టవచ్చని ప్రతి వ్యక్తి అవేర్నెస్ ద్వారా క్యాన్సర్ని అరికట్టవచ్చని సాయిబాబా చౌదరి తెలియజేశారు కార్యక్రమంలో సిక్స్త్ ఫ్లేస్ సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి, సుబ్బరాజు , లక్ష్మీ రెడ్డి గారు మాట్లాడుతూ సాయిబాబా చౌదరి సమాజ హితమైన కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు ఎల్లవేళలా ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు విజయ్ కుమార్ చౌదరి, రామారావు, కోటేశ్వరరావు, అప్పారావు, సాంబశివారెడ్డి, భానుమతి , తిరుమలమ్మ, రామకృష్ణ, బివి సుబ్బరాజు, బోస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు,కాజా నవీన్, చిలుకూరి గోవిందరాజు, రామ్, గంగాధర్, దత్తు, నైన్ యాడ్స్ లక్ష్మణ్, లెక్చరర్ శ్రీనివాస్, జయప్రకాష్, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనాథ్, తేజ, తదితరులు పాల్గొన్నారు

# పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**హనంకొండ జిల్లా సామాజిక తెలంగాణ ఆత్మకూరు, మార్చి 15:** ఇందిరమ్మ ఇళ్లు పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకలు: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్, హౌస్ బూజూర్గు గ్రామాలలో లబ్ధిదారులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**అట్టహాసంగా ప్రారంభోత్సవాలు:**
గ్రామాల్లోని నూతన గృహాలకు రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు స్వీట్లు తినిపించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఇళ్లలో ఆయా కుటుంబాలు సంతోషంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...**
ఆత్మగౌరవానికి ప్రతీక: ఇందిరమ్మ ఇళ్లు కేవలం కట్టడాలు కావని, అవి పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకలని ఆయన పేర్కొన్నారు. దశలవారీగా మంజూరు: ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం అంటూ ఉండకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో, దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమమే ధ్యేయం: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. పేదల కళ్లలో ఆనందం చూడటమే ఈ ప్రభుత్వానికి అసలైన తృప్తి అని, ప్రజా పాలనలో ప్రతి గరీబోడికి న్యాయం జరుగుతుందని రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# అబాది జమ్మికుంట ఈద్గా అభివృద్ధి పనులకు శ్రీకారం

**- హామీ నిలబెట్టుకున్న కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్‌ను అభినందించిన చైర్మన్**



**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 15 మార్చ్**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఉన్న అబాది జమ్మికుంట ఈద్గా వద్ద అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రారంభించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నమాజ్ నిర్వహించుకునేందుకు సౌకర్యంగా ఉండేలా ఈద్గా ప్రాంగణంలో మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్ ఈద్గా వద్ద నమాజ్ చేసుకునే స్థలాన్ని అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీని గెలిచిన నెల రోజుల వ్యవధిలోనే అమలు చేయడం అభినందనీయమని చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం సాధారణమే అయినప్పటికీ, వాటిని అమలు చేయడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని పనులు ప్రారంభించడం ఇతర ప్రజాప్రతినిధులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని చైర్మన్ అభినందించారు. ప్రజల సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# విలాసాగర్‌లో నూతన శివాలయ నిర్మాణానికి శ్రీకారం ప్రత్యేక పూజలతో ప్రారంభించిన గ్రామస్తులు





**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 15 మార్చ్**
విలాసాగర్ గ్రామంలో గ్రామ ప్రజల చిరకాల స్వప్నంగా ఉన్న నూతన శివాలయ నిర్మాణ పనులకు ఆదివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. సుమారు రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ ఆలయానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. గ్రామ అర్చకులు సముద్రాల కిషోరాచార్య మరియు హర్ష శ్రీకాంత్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు .ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తిప్పారపు బాబురావు, గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీధర్ మాట్లాడుతూ, విలాసాగర్ గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా కోరుకుంటున్న శివాలయ నిర్మాణం నేడు ప్రారంభమవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామ వాస్తవ్యులు స్థలదాతలు రేగేళ్ల శివశంకర వరప్రసాద్ – స్రవంతి దంపతులు అందించిన స్థలంతో పాటు దాతల సహకారంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. పరమేశ్వరుని ఆశీస్సులతో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్ణయించిన సమయానికి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు గ్రామస్తులఞ, భక్తులు అందరూ సహకరించాలని కోరారు. ఇప్పటికే పలువురు భక్తులు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు .కుల మతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేసి ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి సహాయం చేయదలచిన దాతలు కమిటీని సంప్రదించి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మరియు దాతలు పాల్గొన్నారు.

# నూతన సీసీ రోడ్డు ప్రారంభించిన సర్పంచ్

**వెంగళరావుపేట గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి హాజరైన మండల నాయకత్వం**






**సామాజిక తెలంగాణ దినపత్రిక // నూగురు వెంకటాపురం ( మార్చి15 )**
వెంకటాపురం మండలం కేంద్రం లోని ఉప్పేడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని వెంగళరావుపేట గ్రామంలో ఆదివారం నూతన సీసీ రోడ్డును ఘనంగా ప్రారంభించారు. గ్రామ పంచాయితీ సర్పంచ్ జెజ్జరి. మానస రామకృష్ణ, ఉప సర్పంచ్ గుండెల ప్రశాంత్, వార్డు సభ్యురాలు వేల్పుల తిరుపతమ్మ కొబ్బరికాయలు కొట్టి సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ నూతన సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిడం మోహన్ రావు , కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలసాని వేణు, కిరణ్ , నాగేశ్వరరావు, రామక్రిష్ణ , సాగర్, కృష్ణ, మల్లేష్, వినోద్, వేల్పుల నవీన్ తదితరులు హాజరయ్యారు. గ్రామ పెద్దలు, గ్రామస్తుల సమక్షం లో రోడ్డును ప్రారంభించడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ఈ సీసీ రోడ్డును నిర్మించినట్లు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని సర్పంచ్ జజ్జరి మానస తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# వధూవరులను ఆశీర్వదించిన టిఎన్జీవోస్ నేత రాజ్ కుమార్



**బషీర్ బాగ్, మార్చి 15 (సామాజిక తెలంగాణ) :** సాయి కిరణ్, సాయి కుమారి ల వివాహం వైభవంగా అలియాబాద్, సాహసీర్ గంజ్‌లోని 'న్యూ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ తెలంగాణ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు, టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్ రాజ్‌కుమార్ తమ కుటుంబంతో సహా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాజు బాబు, రస్మల్ల, శ్యామల, సత్యజిత్, ముత్యాలు, నాగరాజు, వాసుదేవ రెడ్డి, బాలాజీ గోస్వామి, అల్లం రమేష్, నరసింహ, సత్య, రమేష్, శివ, రమేష్ చందర్, విశాల్, మహేందర్ గౌడ్, రాజు, గిరి, కృష్ణ, శ్రీనివాస్, వేణు, రాకేష్, రమేష్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

# నల్గొండ సర్కిల్ ఆఫీసులో చక్రం తిప్పుతున్న కమర్షియల్ ఏ ఈ




**నల్గొండ బ్యూరోమార్చ్ 15 (సామాజిక తెలంగాణ)**
నల్గొండ సర్కిల్ ఆఫీస్ కమర్షియల్ ఏ ఈ బడ్జెట్ పెట్టినందుకు ఒక రేటు ఎస్టిమేట్ శాంక్షన్కు ఒక రేటు నాచ్చిన వారికి 5% తీసుకొని బడ్జెట్ కేటాయింపు జరుగుతున్నది ఈ సిరీస్ వై సిరీస్ ఇష్టమేంట్లువచ్చిన వెంటనే హాట్ కేక్ లాగా పండగ చేసుకుంటారుఅగ్రికల్చర్ సర్వీసులు టి ఎన్ డి ఇష్టం మెషన్లు సంబంధించినటువంటిఎస్టిమేషన్లు పక్కన పెడుతున్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయిఈ అధికారి దరిదాపు పది సంవత్సరాల నుండి నల్గొండ సర్కిల్ ఆఫీస్ లో తిష్ఠ వేయడం జరిగింది టెక్నికల్ సెక్షన్ మరియు కమర్షియల్ సెక్షన్ సర్కిల్ పరిధిలో ఈ రెండు సెక్షన్ లు సమర్థవంతంగా నడిపే అధికారులు లేరా అని ఆఫీసులో ఉద్యోగులు గుసగుసలు వినిపిస్తుంయి

## జోరుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు -సింగపూర్ గ్రామంలో లబ్ధిదారుల ఆనందంలో భాగమైన ప్రణవ్







**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 15 మార్చ్**

హుజూరాబాద్ రూరల్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఏళ్ల తరబడి కలలుగన్న సొంతింటి కల నెరవేరుతున్న తరుణంలో లబ్ధిదారుల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తోంది. ఈ సందర్భంగా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆదివారం హుజూరాబాద్ మండల పరిధిలోని సింగపూర్ గ్రామంలో శనిగరపు రజిత--శంకర్ దంపతుల ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు. గ్రామస్థులు మంగళహారతులతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావడంతో గృహప్రవేశాలు జరుగుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇళ్లను కేటాయించామని, ప్రస్తుతం అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వంలో కూడా పేదలకు ఇళ్లు అందిస్తున్నామని చెప్పారు. దీంతో లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు కూడా ప్రభుత్వం కేటాయించే అవకాశముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ గ్రామ సర్పంచ్ సంపత్, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు తిప్పర్తి మండలం గోదావరి గూడెం కనకదుర్గ అమ్మవారి ప్రతిష్టాపన మరియు గరుడ ధ్వజ ప్రతిష్టాపన





**నల్గొండ బ్యూరోమార్చ్ 15 (సామాజిక తెలంగాణ)**

కార్యక్రమంలో నల్లగొండ మాజి శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు.. అనంతరం గరుడ ధ్వజానికి నవధాన్యాలు సమర్పించి పూలతో అర్చన చేశారు.... ఈ కార్యక్రమంలో.. నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పల్రెడ్డి రవీందర్ రెడ్డి, సిరిగిరి వెంకట్ రెడ్డి,మామిడాల సర్పంచ్ కొత్తపల్లి సైదులు కందుల లక్ష్మయ్య ఊరుకొండ యాదగిరి రెడ్డి, నామా రవిచంద్ర,గోపిశెట్టి సురేందర్,పోలరాజుబొల్లెద్దు వెంకన్న తదితరులు వెంట ఉన్నారు

## సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలి



**గండీడ్ మార్చ్ 15(సామాజిక తెలంగాణ)**

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకు నేందుకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వ ర్యంలో ఆదివారం గండీడ్ మండలంలోని రుసుంపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో పరిసరాలను శుభ్ర పరిచారు.హిందూ ఆలయాల విలువలు, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ, ఐక్యత, సేవా భావం విలువపై అవగాహన ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో. రెడ్డిపల్లి బోయిని కృష్ణయ్య, బండారి రఘు, ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు రుసుంపల్లి గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మార్చి 15**



అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి.. చిన్న కొండూరు గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.20లక్షలతో గ్రామ వ్యాప్తంగా చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తీగుళ్ల చంద్రయ్య మాట్లాడుతూ.... మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామాన్ని అంచెలంచెలుగా అని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. నిధుల మంజూరీకి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్య, వార్డు సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్, మేకల ముత్తమ్మ, సిలువేరు పుష్పలత, ఎరుకల కల్పన, చెక్క శివ, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బక్క శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్క కిషన్, మాజీ సర్పంచ్ లు పెంటయ్య, వెంకట్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దోర్నాల సోమలింగం, బక్క మల్లయ్య, బక్క నరసింహ, తీగల లక్ష్మయ్య, చెక్క లింగస్వామి, చెక్క రాజు, మల్లేష్, గోపాల్, శంకరయ్య, నూనె శీను, నర్సింహ్మా, పంచాయతీ కార్యదర్శి సురేష్, కారోబార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మార్చి 15**



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఆదివారం రోజున శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మొదుగాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ వినయ్ పాల్గొనడం జరిగింది.ఆదివారం రోజున బ్రహ్మోత్సవాలలో భాగంగా 15/3/26 అది వారం ఉదయం 5-00 లకు సుప్రభాతం, 8-00 లకు గణపతి పూజ, ఉదయం 10-30 లకు ఎదుర్కోళు ౢ ఉదయం 11-30 ని లకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవము మధ్యాహ్నం 1-00 ని లకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 5-00 ని లకు గంటలకు రథోత్సవం రాత్రి 8 ని లకు మంత్రపుష్పం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్మించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి ఎలక రాజునాగరాజు, (మల్లేష్ )సహాయ కార్యదర్శి ఉష్కాగుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి






తూర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,సంస్కృతిక కార్యదర్శులు తొర్పునూరి మల్లేష్ గౌడ్,గట్టు పవన్, కార్యవర్గ సభ్యులు నకిరేకంటి శ్రీశైలం,ఉదరి మారయ్య ఉదరి యాదయ్య, చెవగొని మహేష్, జక్క జక్కర్తి శేఖర్, నల్ల పర్వతాలు,ఉయ్యాల పల్లవి, గంగిరెడ్డి నాగలక్ష్మి, గౌరవ సలహ దారులు చింతల దామోదర్ రెడ్డి,బత్తుల శ్రీశైలం గౌడ్, మంచి కంటి భాస్కర్ గుప్తా,గుజ్జల సురేందర్ రెడ్డి, అన్నెమోని గోవిందరాజు,ధర్మకర్తల మండలి బత్తుల విప్లవ గౌడ్, కాసుల వెంకటేష్, బాల్యం వెంకటాచలపతి, నల్ల గణేష్, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన

**బొంపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ విజయ పవన్**



**సామాజిక తెలంగాణ దోమ మండలం మార్చి15**

దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ విజయ పవన్ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండువా కప్పి సర్పంచ్ ని కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని విశ్వసించి సర్పంచ్ విజయ పవన్ కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం రాజకీయ భేదాలు పక్కన పెట్టి అందరినీ కలుపుకొని ముందుకు వెళ్ళాలనీ గ్రామాల అభివృద్ధి కోసం నాయకులందరూ ప్రజలను ఏకం చేసుకొని కలిసి పనిచేయాలని తమ గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ చైర్మన్ యాదవ రెడ్డి, అంతిరెడ్డి, బొంపల్లి మాజీ సర్పంచ్ కోళ్ళ సురేష్, మల్ రెడ్డి, ముద్దం బాల్ రాజు, చాకలి రాజు, ఇంత్యాజ్ ఖాన్, అప్పగాళ్ళ రమేష్, అయినపురం కృష్ణ, కోళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర లీగల్ చైర్మన్ బడే సాబ్ కి నివాళులర్పించిన వీపూరి



**శాలిగౌరారం, మర్చి 15, (సామాజిక తెలంగాణ):-**

జాతీయ మానవ హక్కుల మండలి రాష్ట్ర లీగల్ చైర్మన్ బడే సాబ్ గుండెపోటుతో అకాల మరణం చెందారు.ఆదివారం ఎన్ హెచ్ ఆర్ సి మండలి వైస్ ప్రెసిడెంట్ గ్రేడ్ వన్ గంజా కృష్ణమోహన్,చైర్మన్,రాష్ట్ర కమిటీ సభ్యుల తో ఉమ్మడి జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి కన్వీనర్ వీపూరి పరంకుశం బడే సాబ్ మృతదేహానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీ, మహిళా కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

## రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మార్చి 15**

పేదల కోసం బి.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అని రైతు సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం మందోళ్ళ గూడెం గ్రామంలో బి వి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ బూరుగు భరత్ రెడ్డి నేతృత్వంలో మన్సురాబాద్ లోని ప్రసిద్ధ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి సహకారంత ఉచిత వైద్య శిబిరంను మాజీ ఎంపీటీసీ బూరుగు కృష్ణారెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో బి.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఫౌండేషన్ చైర్మన్ బూరుగు భరత్ రెడ్డి మాట్లాడుతూ..ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే ఒక గొప్ప పుణ్యకార్యం, ఇది పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు.ఇటువంటి ఉచిత వైద్య శిబిరం ద్వారా సాధారణ ఆరోగ్య పరీక్షలు, నిపుణుల సంప్రదింపులు, మందులు ఉచితంగా అందుబాటులోకి వస్తాయని. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవడం నాకు ఆనందాన్ని కలిగించిందని అన్నారు.ఇలాంటి కార్యక్రమాల వల్ల పేద ప్రజలు ఆర్థికంగా నష్టపోకుండా, నాణ్యమైన





వైద్య సేవలను పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. బి.వి.ఆర్ ఫౌండేషన్ ద్వారా మునుముందు పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.నేను చెప్పగానే నా మాటను మన్నించి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన ప్రసిద్ధ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం సహకారం మరువలేనిదని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ మెడికల్ క్యాంపులో పెద్ద సంఖ్యలో మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు . ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి. వైద్య పరీక్షలో అవసరం ఉన్నవారికి ఫౌండేషన్ ద్వారా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి రాజు, డాక్టర్ మహేష్, డాక్టర్ నితిన్,డాక్టర్ ప్రదీప్, డాక్టర్ సింధుజా రెడ్డి, డాక్టర్ అఫ్రీన్, బూరుగు వెంకటరెడ్డి, ఇట్టబోయిన శేఖర్, బూరుగు చంద్రకళ, బూరుగు రేణుక, రేవతి, కొండే శ్రీశైలం, బూరుగు లెనిన్ రెడ్డి, కందగట్ల శివ, గొర్రె పవన్, చెన్నబోయిన చరణ్, ఇట్టబోయిన శివ, కందటి వంశీ, దేవరకొండ శ్రీధర్, కొండే నరేష్, కొండే శ్రీనివాస్, మన్నె సాలయ్య, కొండే మణికంఠ, మంద లింగారెడ్డి, నంది క్రాంతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈరోజు తన స్వగృహంలో పలు సమస్యలపై పత్రికా సమావేశం నిర్వహించారు.

**సామాజిక తెలంగాణ వనపర్తి టౌన్ న్యూస్ ప్రతినిధి.**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి గారికి లేఖ ద్వారా వివరించారు.పత్రికా సమావేశములోని ముఖ్య అంశాలు.దఅధికారులు ప్రశ్నించే ప్రజల పక్షాన నిలబడాలికానీ రాజకీయ నాయకుల కొమ్ముకాయకూడదు.9వేల కోట్ల రూపాయలు సిద్ధంగా ఉన్నాయని మూడు సీజన్ల రైతు భరోసా రేవంత్ ఎగ్గొట్టారు.మోసం చేయడానికి ప్రమాణాలు చేసిన మొదటి ముఖ్యమంత్రి. సి.ఎం.ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయి .రైతులు రైతు భరోసాపై ఆశలు వదులుకున్నారు.ప్రశ్నించే ప్రజలను అధికారులు అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం.సంక్షేమ పథకాలు అమలు కానప్పుడు ప్రజలు తిరగబడుతారు ఆది వారి హక్కు.ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నాం. సకాలములో కరెంట్,యూరియా సరఫరా చేయలేకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయి ఇది ప్రభుత్వ అసమర్థత.సోషల్ మీడియాలో ప్రభుత్వ అసమర్థతను పెడితే వాళ్లపై కేసులు పెట్టడం ఖండిస్తున్నాం.శ్రీధర్ రెడ్డి హత్యకేసు తేల్చకపోవడం ప్రభుత్వ అసమర్థత.రెండున్నర ఏండ్లు గడిచిన ఇప్పటికీ శ్రీధర్ రెడ్డి హత్య కేసు తేల్చకుండా అధికార పార్టీకి తొత్తులుగా మారడం సహించరానిదివారం రోజుల్లో శ్రీధర్ రెడ్డి హత్యకేసు తెలచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమంచేపడతామని పోలీస్ అధికారులను హెచ్చరించారు.మున్సిపల్ పాలనలో విఫలం.పట్టణ చుట్టుపక్కల చెత్తతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతుంది అని రోడ్ల విస్తరణ పూర్తి చేయలేకపోవడం ,అన్ని వసతులతో ఏర్పాటు చేసిన టౌన్ హాల్ ను ప్రారంభించకపోవడం అధికారుల ,పాలకుల అసమర్థతకు నిదర్శనం.టిరోడ్ల విస్తరణ చేపట్టిన కొన్ని చోట్ల ఆక్రమణలు జరుగుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టుల సాధనలో ప్రభుత్వం విఫలం.రామన్న గట్టు రిజర్వాయర్ శంకుస్థాపన చేసి మొదలు పెట్టిన ఆ ప్రాజెక్టును పట్టించుకోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం.D 5,D 8 కాలువలు ఆధునీకరించడం ద్వారా సాగు నీళ్లు పెంచే అవకాశం ఉన్న సాగునీటి మీద ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.ఇరిగేషన్ చీఫ్ అందుబాటులో







లేకపోవడం ద్వారా సాగు నీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.జిల్లా మంత్రులకు లక్ష్యసాధింపు చర్యలకు పాల్పడడం తప్పా.....ప్రజల సంక్షేమం పట్టదు.

7టి.ఎం.సి ల సామర్థ్యం ఉన్న ఎదుల రిజర్వాయర్ రెండేండ్లలో పూర్తి చేశాం నేటి మంత్రులు 2టి.ఎం.సి ల సామర్థ్యం ఉన్న రామన్న గట్టు రిజర్వాయర్ పూర్తి చేయలేకపోవడం మంత్రుల అసమర్థత.మెడికల్ కాలేజ్ ప్రాంగణములో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం ఆపాలి.యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదు కానీ మెడికల్ కళాశాల ఆవరణలో కాకుండా వేరే చోట స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని డిమాండ్.100ఏండ్ల విద్యార్థుల భవిష్యత్తు కోసం సువిశాలమైన స్థలం మెడికల్ కళాశాల కు కేటాయించడం జరిగిందని అన్నారు.అర్ధ చంద్రాకారం బైపాసు రోడ్డు వెంటనే చేపట్టాలి. కె.సి.ఆర్ గారు స్వయంగా 9కిలో మీటర్లు రాజపేట,నుండి పానగల్ రోడ్డును కలుపుతూ బైపాసు రోడ్డుకు టెండర్ అయి పనులు ప్రారంభించారు.కానీ నేటి పాలకులు ఈ రోడ్డును పునరుద్ధరించకపోవడం దురదృష్టకరంఈ విషయములో ముఖ్యమంత్రి గారికి లేఖ వ్రాయడం జరుగుతుంది.ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ గారు వివిధ డిపార్టుమెంటు చెందిన అధికారులను సమన్వయం చేసి పరిష్కరించాలని గౌరవ నిరంజన్ రెడ్డి గారు సూచించారు.పెబ్బేర్ సంత స్థలవివాదం రాజకీయానికి వాడుకున్నారు. న్యాయస్థానాలు పలుమార్లు ప్రైవేటు వారికి అనుకూలంగా తీర్పువచ్చింది. నిజానిజాలు తెలుసుకోకుండా ప్రజలను మభ్యపెట్టి రాజకీయ లబ్ధికి వాడుకున్నారు.నెల రోజులలో సంత స్థలం మొత్తం అధీనంలోకి తీసుకువస్తామన్న నాయకులు నేటికి మాట నిలుపోలేకపోవడం వారి అసమర్థత ప్రజలు కూడా ఇది గమనించాలి.యజమానులకు ఎటువంటి హక్కు లేదని ప్రచారం చేసిన వాళ్లునేడు యజమానులకు రింగు రోడ్డు వద్ద ప్రత్యామ్నాయ స్థలం ఇప్పించి లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్న విషయం నిజం కాదా అని నిరంజన్ రెడ్డి విమర్శించారు.ఈ సమావేశములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,నందిమల్ల.అశోక్, లక్ష్మా రెడ్డి, ఎద్దుల.కరుణశ్రీ, కృష్ణా నాయక్,రఘుపతి రెడ్డి, భీమన్న, కర్రెస్వామి, తిరుపతయ్య , మాణిక్యం, పెద్దింటి.వెంకటేష్, దిలీప్ రెడ్డి,శివ రామ్ రెడ్డి,గౌడ్ నాయక్, రాజశేఖర్, సూర్యవంశం. గిరి, చంద్రశేఖర్, చిట్యాల.రాము,తోట.శ్రీను ఉన్నారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లా ఓలాంపిక్ అసోషియేషన్ అధ్యక్షులుగా








**నల్గొండ బ్యూరో మార్చ్ 15 (సామాజిక తెలంగాణ)**

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా క్రీడా వర్గాలు, ప్రజాప్రతినిధులు మరియు అసోషియేషన్ సభ్యులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.. అధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల నుండ ిప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం మరియు సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. క్రీడలు యువత శారీరక-మానసిక దృఢత్వానికి దోహదపడటంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలను కల్పిస్తాయని పేర్కొంటూ, అసోషియేషన్ సభ్యులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి పరచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసోషియేషన్ సభ్యులు, క్రీడా ప్రతినిధులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా భైరబోయిన సైదులు జన్మదిన వేడుకలు

## అపూర్వ బదిరుల పాఠశాలలో అన్నదానం





**సూర్యాపేట ప్రతినిధి : మార్చి 15, ( సామాజిక తెలంగాణ )**

సూర్యాపేట పట్టణంలోని 17వ. వార్డు చింతలచెరువు కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భైరబోయిన సైదులు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాసర బాద రోడ్డు లో అపూర్వ బదిరుల పాఠశాలలో సైదులు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టడంతో పాటు బదిరులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన 17వ. వార్డు కౌన్సిలర్ భైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్, 35వ. వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ లు హాజరై శుభాకాంక్షలు తెలిపి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ జన్మదిన వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డికి పరామర్శ




**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మార్చి 15**

చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి గారు ఇటీవల మరణించడం జరిగింది. ఈరోజు తూప్రాన్ పేట వ్యవసాయ క్షేత్రంలో వారి ని వాసానికి వెళ్లి కీర్తిశేషులు తాడూరి బుచ్చిరెడ్డి గారి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులర్పించిన సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి , సిపిఐ సీనియర్ నాయకులు ఊజ్జిని రత్నాకర్ రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, బచ్చన గోని గాలయ్య,కలకొండ సంజీవ, పొట్ట సత్యం ,కొండూరి వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ,మనోహర్ తదితరులు పాల్గొన్నారు. 90 ఏళ్ల సుధీర్ఘ జీవితకాలంలో బుచ్చిరెడ్డిగారు చేసిన సేవలను గుర్తు చేశారు.

www.samajikatelanganadaily.in APTEL/2011/39851
సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక



## పారిశుద్ధ్య కార్మికులను శాలువ,పూలమాలల తో ఘనంగా సన్మానించిన సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్ రెడ్డి

### గ్రామాభివృద్ధి కి పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలగట్టలేనివి







**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) మార్చి 15 :** మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పరిపాలనలో భాగంగా సర్పంచ్ వై.శైలజ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శైలజ.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజా పరిపాలన తొంబై తొమ్మిది రోజులలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులను సన్మానించుకోవడం గర్వంగా ఉందని అన్నారు.బిజ్వారం గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రెటరీ బసి రెడ్డి,వార్డ్ మెంబర్ లు హరీన్ కుమార్,ఎస్.వైష్ణవి,గ్రామ పెద్దలు రూముల తిమ్మా రెడ్డి,చిన్న ఆశన్న,మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్,పారిశుద్ధ్య కార్మికులు బుడ్డన్న గోవిందు,భీమేష్, సరోజమ్మ, మరియమ్మ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య



**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 15 మార్చ్**
జమ్మికుంట రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. సుమారు 35 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి రైల్వే పట్టాలపై తలపెట్టి పడుకోవడంతో రైలు దూసుకెళ్లి అక్కడికక్కడే మృతి చెందాడు. రైలు ఢీకొట్టడంతో మృతుడి తల, శరీరం వేర్వేరుగా పడిపోయినట్లు స్థానికులు తెలిపారు.ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని, ఆయన ఎక్కడి వారో గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

## వివాహ రిసెప్షన్ వేడుకకి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన వ్యవసాయ శాఖా మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి







**సామాజిక తెలంగాణ వనపర్తి మండలం న్యూస్. వనపర్తి మండలం**
మాందాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పుచ్చల రమేష్ రెడ్డి, అనూష దంపతుల వివాహ రిసెప్షన్ వేడుకకి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన లివ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. ఏదుల మండలం, గొల్లపల్లి గ్రామానికి చెందిన జూపల్లి బాబు రావు జూపల్లి యాదమ్మ గార్ల కుమారుడు జూపల్లి రామ్ గోపాల్ రెడ్డి వివాహానికి హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసిన లివ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గ మాజీ మంత్రి వెంటపానగల్ మండల మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, ఏదుల మండల నాయకులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరసాగర్, ఉపాధ్యక్షులు అక్కల తిలకేశ్వర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, పలు గ్రామాల నాయకులు రమణ, రాఘవేందర్, ఈర్ల వెంకటేష్, సింగోటం నాయుడు, అంజి తదితరులు నూతన దంపతులను ఆశీర్వదించిడం జరిగింది...

## కాంగ్రెస్ పార్టీకి జై కొట్టిన పోలికేపహాడ్ సర్పంచ్ నక్క బంగారయ్య

### కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పోలికేపహాడ్ ఇండిపెండెంట్ సర్పంచ్, ఉకాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే





**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మార్చి (15)**
గోపాల్ పేట్ మండల పరిధిలోని పోలికేపహాడ్ గ్రామ పంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ నక్క బగారయ్య , ఉప సర్పంచ్ జపన్న , వార్డు మెంబర్లు, తో పాటు గ్రామానికి చెందిన 60 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ మేరకు వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి పోలికేపహాడ్ గ్రామ వద్ద ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు పోలికేపహాడ్ సర్పంచ్ నక్క బంగారయ్య మాట్లాడుతూ పోలికేపహాడ్ గ్రామ అభివృద్ధికై, నేడు ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులమై, ఎమ్మెల్యే మేఘారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి, నేడు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారయ్య ఉపసర్పంచ్ జంపన్నతో పాటు గోపాల్ పేట మండల ఇంచార్జ్ సత్యశిలా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంద కోటీశ్వర్ రెడ్డి, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందారం శివాలయంలో ప్రత్యేక పూజలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 15, (సామాజిక తెలంగాణ),:**
ఇందారం ఆర్య వైశ్య యువత ముక్త సంతోష్ కుమార్ గారి ఆధ్వర్యంలో స్థానిక గ్రామంలోని శివాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇందారం గ్రామానికి చెందిన చుంచుల బాలు -- సంధ్య కుమారుడు అయిన చుంచుల సాయివినయ్ అనారోగ్య రీత్యా ప్రస్తుతం యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న సాయి వినయ్ త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారని తెలియజేసారు. భగవంతుని కృపతో సాయి వినయ్ త్వరగా పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా తిరిగి రావాలని అందరూ ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ముక్త సాయికిరణ్,సంతోష్ సుజీత్, పిన్న శేఖర్, రవీందర్ పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత
# కేసు నమోదు



**పాపన్నపేట, సామాజిక తెలంగాణ, మార్చి:15**
అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ టిప్పర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసిన పోలీసులుఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా మెదక్ వైపు నుంచి పాపన్నపేట మండలం వైపు ఓ టిప్పర్ లో అక్రమంగా ఇసుకను తరలిస్తునారన్న నమ్మదగిన సమాచారంతో ఆదివారం ఉదయం పాపన్నపేట గ్రామ శివారులో పోలీసులు ఓ టిప్పర్ ను పట్టుకొని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్, పేర్కొన్నారు ఈ సందర్భంగా, అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సత్యనారాయణ తండ్రి మృతికి పరామర్శ



**కురవి, మార్చి 15: సామాజిక తెలంగాణ):**
కురవి మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామివారి ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ తండ్రి లక్ష్మణస్వామి ఇటీవల అనారోగ్యంతో పాల్వంచ జగన్నాధపురంలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువజన రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్ ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి లక్ష్మణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన రవి నాయక్, లక్ష్మణస్వామి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బండి యతిరాజ్, కంచర్లగూడెం ఉపసర్పంచ్ బానోత్ గణేష్, పెద్దబోయిన శ్రీశైలం తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి



**సామాజిక తెలంగాణ దోమ మండలం మార్చి15**
దోమ మండల కేంద్రంలో నిరహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న దోమ సర్పంచ్ మాలి శివ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మాన్య శ్రీ కాన్షిరాం జయంతి సందర్బంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు బయలుదేరిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు మోహన్



**సామజిక తెలంగాణ ప్రతినిధి రాజు మర్చ్ 15**
మాన్య శ్రీ కాన్షిరాం జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు సంగారెడ్డి జిల్లా బి,యస్, పి అధ్యక్షులు మోహన్ ఆధ్వర్యంలో రాయికోడ్ మండలం నుండి భారీ కన్వాయ్ తో వేల సంఖ్యలో సభకు వెళ్లడం జరిగింది అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ పేద వారికీ కూడా రాజ్యాధికారం కల్పించిన గొప్ప మహానుభావుడు అని బీసీ, యస్ సి, యస్ టి, మైనార్టీ పేద వర్గాలకు శాసనసభ్యులు గా మెంబర్ అఫ్ పార్లమెంట్ సభ్యునిగా ముఖ్యమంత్రిని చేసిన గొప్ప నాయకుడు మాన్య శ్రీ కాన్షిరాం అని సంగారెడ్డి జిల్లా బౌజన సమాజ్ పార్టీ అధ్యక్షులు పి,మోహన్ కొనియాడారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం భారీ కన్వాయ్ తో చౌటుప్పల్ లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు హాజరైనారు వారి వెంట సంగారెడ్డి జిల్లా లోని మండల అధ్యక్షులు నియోజకవర్గల ఇంచార్జిలు కార్యకరలు భారీ సంఖ్యలో తరలివెళ్ళినారు

# కాంతి హైస్కూల్లో ఘనంగా మదర్స్ మీట్ (శక్తి)




**ఆర్మూర్,మార్చి 15 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లోని కాంతి హై స్కూల్ లో మదర్స్ మీట్ (శక్తి ) కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు,మున్సిపల్ వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ లీడర్ గోనె దామోదర్,5 వ వార్డ్ కౌన్సిలర్ శాల గీతా ప్రసాద్, మోటివేషనల్ స్పీకర్ అప్పన్న వెంకట్రావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులకు విద్యా క్రీడలతోపాటు సంస్కృతి సాంప్రదాయాలు శాస్త్ర సాంకేతిక విద్యలకు ప్రాధాన్యత ఇస్తూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో వివిధ రకాలైన సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్మూర్ లోనే ఉత్తమ పాఠశాలగా పేరుగాంచిన కాంతి హై స్కూల్ జిల్లా రాష్ట్రస్థాయి పోటీలలో కూడా మంచి ఉత్తమ స్థాయి ఫలితాలను పొందిన కాంతి హై స్కూల్ అందరికీ సుపరిచితమే అని తెలుపుతూ ఇలాగే మునుముందు ముందు తరాలకు మంచి భవిష్యత్తును అందించాలని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య ఒక కాంతి హై స్కూల్ కె సాధ్యమని గత 27 సంవత్సరాల నుండి నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఆర్మూర్ లో నంబర్ వన్ స్కూల్ గా ఉందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని తెలుపడం జరిగింది. కాంతి హై స్కూల్ వ్యవస్థాపకులు ప్రిన్సిపల్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల చదువుల విషయంలో అమ్మ పాత్ర చాలా కీలకమని,పిల్లలకు మొదటి ఉపాధ్యాయురాలు అమ్మ నేనని,మీ సహకారం మాకు ఎప్పుడు ఇలానే ఉండాలని,మన పిల్లల భవిష్యత్తు కొరకు మనమందరం కలిసి వారికి మంచి భవిష్యత్తుని ఇవ్వాలని ఆకాంక్షించారు. కాంతి హై స్కూల్ డైరెక్టర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థిని,విద్యార్థులకు అవసరమైనటువంటి విద్యా, క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు,సాంప్రదాయ ఉత్సవాలు,శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించిన విషయాలపై అవగాహన ఉండేవిధంగా వారి లక్ష్యాలను చేరుకునే విధంగా శిక్షణ ఇవ్వడంలో మా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందుంటారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేదుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నది - రాష్ట్ర మంత్రి డా వాకిటి శ్రీహరి






**మక్తల్ మార్చి 15 (సామాజిక తెలంగాణ)** జడ్చర్ల మిడ్జిల్ మండలం బోయినపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆయన ప్రారంభించారఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గతంలో కరెంటు పోల్ కావాలాన్నా సంవత్సరాలు పట్టేదని ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయి గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తక్షణమే స్పందించే ప్రభుత్వం వచ్చిందన్నారు పని మీద ధ్యాస ఉన్న నాయకుడు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అని పేర్కొన్నారు మీకు నాణ్యమైన 3 ఫేస్ విద్యుత్ రావాలని అనిరుధ్ రెడ్డి చేసిన కృషి అభినందనీయమన్నారుస్వపక్షం లో ఉన్నా అసెంబ్లీ లో గట్టిగా కొట్లాడే వ్యక్తి అనిరుధ్ అని మంత్రి కొనియాడారు గత ప్రభుత్వానికి ఇప్పటి ప్రభుత్వానికి తేడా గమనించాలని ప్రజలకు సూచించారు ఒక్కో సబ్ స్టేషన్ కు 3 కోట్ల 5 లక్షల



బడ్జెట్ తో మొత్తం ఈ నియోజకవర్గానికి ఈ రెండేళ్లలో 21 సబ్ స్టేషన్ లు వచ్చాయని తెలిపారుఇంకా కొన్ని ప్రభుత్వ స్కూళ్లలో టాయిలెట్ లు లేక బాలికలు అవస్థలు పడుతున్నారని యుద్ధ ప్రాతిపదికన వెంటనే టాయిలెట్ ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు త్వరలో జడ్చర్ల లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ రాబోతుందని మంత్రి వెల్లడించారు ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చొరవతో జడ్చర్ల లో ట్రిపుల్ ఐటీ వచ్చిందన్నారు అభివృద్ధి కేవలం ఎన్నికల ముందు కాకుండా నిరంతరాయంగా ప్రజా ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు ఎన్నికల వరకే రాజకీయాలని ఎన్నికల తర్వాత ద్రుష్టి మొత్తం అభివృద్ధి పైనే ఉండాలన్నారు రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతీ పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు మనకు ఓట్లేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా ప్రతీ ఒక్కరు పని చేయాలని ప్రజా ప్రతినిధులను ఉద్దేశించి మంత్రి వాకిటి శ్రీహరి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి మహబూబ్ నగర్ కలెక్టర్ కుష్బూ గుప్తా బోయినపల్లి సర్పంచ్ శశికళ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛ భారత్



**ఆర్మూర్,మార్చి 15 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ వెనకాల గల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలు, చెత్త చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను స్వచ్ఛంద సంస్థ సహకారంతో తొలగించామన్నారు. ఇలాగే యువత పెద్ద మొత్తంలో పాల్గొని మన పోలీస్ స్టేషన్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుందామన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ 46 వారాలుగా ఈ స్వచ్ఛ కార్యక్రమం నిర్వహిస్తున్నామని,ఇందులో భాగంగా ఆదివారం ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, బొగడమీది ప్రశాంత్,వేదశ్రీ రాజ్ కుమార్,జంగిడి బోజన్న, కుతాడి ఎల్లయ్య, సాయి చరణ్,బంటు సుమన్, మహేష్ అగర్వాల్, రాహుల్ రాజ్,కుంకింగ్ నరేష్,జహీర్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినిత్యం ప్రజల కోసం సేవలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 15, (సామాజిక తెలంగాణ),:** గ్రామపంచాయతీలో ప్రతినిత్యం ప్రజల కోసం సేవలు అందిస్తున్న కార్మికులు గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత కోసం నిత్యం కష్టపడుతూ అమూల్యమైన సేవలందిస్తున్నందున సర్పంచ్ కుక్కల వినోద అభినందించారు. ఆదివారం జైపూర్ మండలం కుందారం గ్రామంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల నేపథ్యంలో భాగంగా పంచాయతీ సిబ్బందితోపాటు పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా కుక్కల వినోద మాట్లాడుతూ గ్రామా పరిశుభ్రతలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిశుభ్రత కోసం నిత్యం పాటుపడుతూ శ్రమిస్తున్నారు. వారి కృషిని గుర్తించి సన్మానించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే పంచాయతీ సిబ్బంది కృషి ఎంతో అవసరమని అన్నారు. గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. వారి సేవలను గుర్తించి సత్కరించడం గర్వకారణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరుక్మిణి పాండురంగ ఆలయ వార్షికోత్సవం



**సామజిక తెలంగాణ ప్రతినిధి రాజు మార్చ్ 15** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని శ్రీ రుక్మిణి పాండురంగ ఆలయ 15వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా అర్చకుల వేదమంత్రాలలో శ్రీ రుక్మిణి పాండురంగడికి అభిషేకం,అలంకరణ,పూజాకార్యక్రమాలు నిర్వహించి మహా హారతి ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఆలయ సన్నిధిలో అన్నప్రసాదా వితరణ చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# కొయ్యగూరి కౌసల్య ఐదవ రోజు కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు.



**బయ్యారం, మార్చి 15: సామాజిక తెలంగాణ):** బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కిసాన్ సెల్ జిల్లా నాయకులు కొయ్యగూరి రామకృష్ణ రెడ్డి తల్లి కొయ్యగూరి కౌసల్య ఐదవ రోజు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్, ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా రంజిత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ న్యాయ సలహాదారు గుగులోత్ కిషన్ నాయక్ పాల్గొన్నారు. అలాగే బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి జనార్ధన్, బీరెడ్డి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొయ్యగూరి కౌసల్య మంచి మనసున్న వ్యక్తిగా అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# భీమారం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా దాసరి సంపత్




**సామాజిక తెలంగాణ, మంచిర్యాల జిల్లా, భీమారం మండలం** భీమారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా దాసరి సంపత్ నియమించబడ్డారు. మంత్రి వివేక్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఆశీస్సులతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా విభాగం నమ్మకం ఉంచి " భీమారం మండల్ –కోఆర్డినేటర్" గా నియమించిన రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్, రాష్ట్ర సోషల్ మీడియా సెక్రెటరీ వినయ్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా గంగమ్మ ఆలయ తృతీయ వార్షికోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ యువ నాయకుడు నూకల అభినవ్ రెడ్డి.**

**గంగమ్మ తల్లి దీవెనలతో గ్రామానికి సుభిక్షం. -- అభినవ్ రెడ్డి ఆకాంక్ష.**

**భక్తిశ్రద్ధల మధ్య గంగమ్మ ఆలయ వేడుకలు -- కార్యక్రమాల్లో పాల్గొన్న నూకల అభినవ్ రెడ్డి.**


**మరిపెడ మార్చి 15 సామాజిక తెలంగాణ):** మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామ శివారు ఆకేరు వాగు సమీపంలో వెలసిన గంగమ్మ ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఉదయం నుంచే గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ శాశ్వత ధర్మకర్త, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి ఆలయాన్ని దర్శించుకుని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని కోరుకుంటున్నామని తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యతతో ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి తాను ఎప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. వార్షికోత్సవం సందర్భంగా మహిళలు సంప్రదాయ పద్ధతిలో బోనాలు సమర్పించి గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు భక్తులు ప్రత్యేకంగా కుంకుమార్చనలు, పాలు, కొబ్బరికాయలు సమర్పించి తమ కోరికలు తీర్చుకోవాలని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో హారతులు, మంగళవాయిద్యాల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించడం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా గ్రామ యువకులు ఆలయ పరిసర ప్రాంతాన్ని శుభ్రపరచి భక్తులకు తాగునీరు, ప్రసాదం వంటి సదుపాయాలు కల్పించారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు. చిన్నపిల్లలు, పెద్దలు అందరూ పాల్గొని పండుగ వాతావరణంలో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమాయగూడెం గ్రామస్తులతో పాటు సీతారాం తండా వాసులు, గ్రామ సర్పంచ్ వెన్నెల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలం రవీందర్ రెడ్డి, గంధసిరి అంబరీష్, మెంచు అశోక్ కుమార్ గౌడ్, పటేల్ దుర్గయ్య, పిట్టల శీను, రజక శ్రీనివాస్, కళాధర్, రామ్మూర్తి, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. భక్తుల రాకపోకలతో ఆలయ ప్రాంగణం రోజు పొడవునా సందడిగా మారింది.

# గ్రామ పంచాయతీ కార్మికులకు ఘన సన్మానం



**మందమర్రి మార్చి 15, (సామాజిక తెలంగాణ):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు. మందమర్రి మండలంలోని శంకర్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని సర్పంచ్ పెరుమాళ్ళ వెంకటేష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ 99 రోజుల కార్యక్రమంలో భాగంగాగ్రామపంచాయతీలో పరిశుద్ధం పనులు మెరుగు పరిచినందుకు గాను కార్మికుల సేవలను గుర్తించి వారిని సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి శానిటేషన్ కిట్లు అందజేశారు.అనంతరం పిహెచ్సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ కుమార్,ఆశా కార్యకర్త తార,వార్డ్ సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**సామాజిక తెలంగాణ న్యూస్ చిన్న శంకరంపేట్ మార్చ్ 15** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా కామారం తండా గ్రామ పంచాయతీ ఆవరణలో తాండ పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో సన్మానం తో పాటు నూనె సబ్బులు, గ్లౌజులు, యూనిఫాం లు పారిశుద్ధ్య కార్మికులకు అందించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ స్వర్ణలత, వార్డు మెంబర్లు పి మోహన్, జి చందర్, హెచ్ శాంతి మరియు గ్రామ పెద్దలు సేనాపతి నాయక్, రవిచంద్, డీలర్ కే హరి, హెచ్ రాజు, చందర్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ విధానాల వైఫల్యంతో గ్యాస్ కొరత

**ధరల పెరుగుదలపై సిపిఐ ఆందోళన.**




**మహబూబాబాద్, దంతాలపల్లి: మార్చి 15 సామాజిక తెలంగాణ):** బీజేపీ ప్రభుత్వ విధాన వైఫల్యాల వల్లే గ్యాస్ ధరలు భారీగా పెరిగి, గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడిందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. దంతాలపల్లి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై గ్యాస్ ధరల పెరుగుదలపై సిపిఐ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల కారణంగా ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు. ఒక్కసారిగా గ్యాస్ ధరను సుమారు 60 రూపాయలు పెంచడం ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా హోటళ్లు, వసతి గృహాలు నిర్వహించడం కూడా కష్టంగా మారిందని తెలిపారు. దీని వల్ల సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ రాజకీయ పరిణామాల నేపథ్యంలో కూడా కేంద్ర ప్రభుత్వం సరైన విధానాలు పాటించడం లేదని ఆయన విమర్శించారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే విధంగా ప్రభుత్వం వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే గ్యాస్ ధరలను తగ్గించి సరఫరాను సక్రమంగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ పోలేపాక వెంకన్న, మురళి, శేఖర్, జలంధర్, వీరన్న, సైదులు, చంద్రు, వేణు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

# హాజరైన ఎమ్మెల్యే కుంభం ఎంపి,చామల



**అదనపు కలెక్టర్ వెంక రెడ్డి**
**సబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డి**
**తహసీల్దార్ జగన్ మోహన్ ప్రసాద్**
**ముస్లిం మత పెద్దలు**
**బాఖియతుల్లాహ్**
**జుబెర్ ముఫ్తి**
**ముస్లిం మైనారిటీ ల వెంటే కాంగ్రెస్ ప్రభుత్వం**
**ముస్లిం మైనారిటీ ల సంక్షేమానికి శాయశక్తుల కృషి చేస్తా - కుంభం అనిల్ రెడ్డి**
**ఆప్ కా భాయ్ హై**
**ఈద్గా అభివృద్ధి కి కృషి చేసా**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా రంజాన్ తోఫా పంపిణి చేశా**
**ప్రస్తుతం భువనగిరి ఎమ్మెల్యే గా మీ తోడుగా ఉన్నా.. మీతోనే ఉంటా...**
**ముస్లిం సోదరులందరికి ఈద్ ముబారక్- ఎమ్మెల్యే కుంభం**








**భువనగిరి, మార్చ్ 15సామాజిక తెలంగాణ** ముస్లిం మైనారిటీ ల వెంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని భువనగిరి, నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణం లోని,వై ఎస్ ఆర్ గార్డెన్ లో ప్రభుత్వం, తరపున,ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసారు.ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధులుగా ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం,ముస్లిం మైనారిటీ ల పక్షాన ఉందని కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని అన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ముస్లిం మైనారిటీ లను అనగ తొక్కాలని అది ఎప్పటికి జరగదని అన్నారు.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతుభువనగిరి నియోజక వర్గంలోని ముస్లింలతో,ఎంతో ఆత్మీయత తనకు ఉందన్నారు.అనిల్ కుమార్ రెడ్డి ఆప్కా భాయ్,హయ్ అంటూ ఉర్దులో ప్రసంగం చేసి అందర్నీ ఆకట్టుకున్నారు...ముస్లింమైనార్టీలకు ఎటువంటి కష్టం వచ్చినా వారికి తోడుంటానని హామీ ఇచ్చారు.భువనగిరి నియోజకవర్గ ప్రజలే తన కుటుంబం లాగా భావిస్తానని తెలిపారు.ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లొ సబ్ కలెక్టర్ కృష్ణ రెడ్డి,గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ,మున్సిపాలిటీ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల,తహసీల్దార్ సేకూరి జగన్ మోహన్ ప్రసాద్ టి,ఎన్ జి,ఓ,రాష్ట్ర చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి మత పెద్దలు బఖియతుల్లాహ్,జుబెర్ ముఫ్తి,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ మాజీ డీసీసీ అధ్యక్షులు ఎండీ మజహర్, కౌన్సిలర్లు జహంగీర్ బురాన్, మైనారిటీ నాయకులు అతహర్,ఆబెద్ అలీ,వసీమ్ సమీర్,అఫ్రోజ్ ఇంతియాజ్ అజహర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురు పీఠంలో అక్కల్ కోట స్వామి మహారాజ్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

## శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జి శివ కుమార్ గౌడ్ రమా దేవి దంపతులు.



**శివ్వంపేట/సామాజిక తెలంగాణ**
చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం మార్చి 20 తారీకున కలియుగ నాలుగవ దత్తావతార మైన శ్రీ అక్కల్కోట సమర్థ స్వామినాథ స్వామివారి జన్మదినం పురస్కరించుకొని గూడూరు శ్రీ గురు పీఠంలోని శ్రీ దత్తాత్రేయ మహా పంచాయతనం దేవాలయంలో దత్త శ్రవణం, పంచాయతన సహిత మహా రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామార్చన ఉంటుంది శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్ . జిన్నారం పెద్దగోని జి.శివకుమార్ గౌడ్ తెలిపారు శ్రీ అక్కల్ కోట స్వామి సమర్థ కలియుగ అవతారుల నివేదన అనంతరం శ్రీ దత్త మంగళాష్టకం ప్రసాద వితరణ ఉంటుంది. ఆ రోజు ఉగాది తెలుగు నూతన సంవత్సర ప్రారంభం కావున ఈ సృష్టికర్తలైన బ్రహ్మ విష్ణు మహేశ్వరులు సృషిఙ స్తితి లయకారకుల అవతారమైన దత్తాత్రేయ మహాస్వామి మరియు కలియుగ దత్తావదారుల దర్శనం ఎంతో శుభదాయకం. ఉగాది రోజు ఈ ఈ దేవాలయాన్ని సందర్శించిన భక్తుల మనోభీష్టాలు నెరవేరి సంవత్సరమంతా భక్తులకు సర్వ శుభాలు కలుగుతాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు పేరుపేరునా అర్చన చేసి గురుదేవుల ఆశీస్సులు అందజేయబడతాయి. ప్రసాద వితరణ ఉంటుంది అని భక్త మహాశయులందరికీ అభినయంగా తెలియజేస్తున్నాం. ఈ సదావకాశాన్ని భక్తులందరూ సద్వినియం చేసుకోవాలని శ్రీ గురుపిఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శివకుమార్ గౌడ్ ట్రస్ట్ సభ్యులు శ్రీమతి రమాదేవి శ్రీ సూర్య కుమార్ గౌడ్, శ్రీ శ్రీనివాస్ గౌడ్, శ్రీ రాజా రమణ గౌడ్, శ్రీ మారెళ్ళ మోహన్ రావు , శ్రీ పబ్బ మహేష్ గుప్తా, శ్రీ శాస్త్రుల వామన శర్మ, శ్రీ నోముల హనుమంతు, శ్రీ రాజ్యం బిక్షపతి, గురుపీఠం సమన్వయకర్త శ్రీ కొంతానపల్లి సత్యనారాయణ గౌడ్ తెలియజేస్తున్నారు.అక్కల్కోట మహారాజ్ జన్మము పరమ పవిత్రమైన ఉగాది రోజు1856 అయితే వారు 30 ఏప్రిల్ 1878 లో సమాధి అయ్యారు. శ్రీ స్వామి సమర్థ మహారాజ్ దత్తాత్రేయ సంప్రదాయానికి చెందిన భారతీయ హిందూ ఆధ్యాత్మిక గురువు. ఆయన 19వ శతాబ్దంలో అవతరించారు మరియు కర్ణాటక మహారాష్ట్ర తో సహా వివిధ భారతీయ రాష్ట్రాల్లో ప్రసిద్ధ ఆధ్యాత్మిక బోధనలు చేశారు. మహారాష్ట్రీయులు మిలియన్ల మంది ప్రజలు అనుసరిస్తూనే ఉన్నారు మరియు అక్కల్కోటలోని అతని ఆశ్రమం ప్రసిద్ధ తీర్థయాత్రగా మిగిలిపోయింది. శ్రీ దత్తావతారులైన సమర్థ స్వామినాథ అక్కల్కోట మహారాజు గారి దివ్యమూర్తిని శ్రీ గురు పీఠంలో ప్రతిష్టించుకోవడం వారి ఆరాధన చేయడం శివంపేట మండల వాసురసులకు వరం లాంటిది. పూర్వజన్మ సుకృతం. ఉగాది రోజు న జన్మించిన స్వామిని నూతన తెలుగు సంవత్సరమైనా ఉగాది రోజు దర్శించి స్వామి ఆశీస్సులు కరుణకు పాత్రులు కాగలరని, గూడూరు శ్రీ గురు పీఠం చారిటబుల్ టస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్ద గోని జి. శివకుమార్ గౌడ్ కోరుచున్నాము.

# మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

## తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.



**శివ్వంపేట/సామాజిక తెలంగాణ**
శివ్వంపేట మండలంలోని పోతులబొగూడ గ్రామంలో కుమ్మరి సాయి కుమార్ ప్రమాదవశాస్తు తో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త,అలాగే ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి,10000 రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు.అలాగే అదే గ్రామానికి చెందిన కూల్చెల్మే పోచయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి,5000 రూపాయల ఆ కుటుంబానికి అందజేశారు.పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు నిన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది ఆ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి సొంత నిధులనుండి ఆర్థిక సాయం నగదు 10.000 వేల రూపాయలు అందజేశారు
ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, పంబండ ఉప సర్పంచ్ నాగోలు తాటికొండ రాజశేఖర్ గౌడ్ పత్రాల పెంటగౌడ్,పత్రాల ప్రశాంత్ గౌడ్, ఆంజనేయులు కుశం,పందుల వెంకటేష్, గద్దె బాబు,చాకలి రవి,పత్రాల స్వామి,మెట్టు బాబు,రాకేష్, చాపల రాజు,వినయ్, ఆకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

**సర్పంచ్ భుక్య మారోని గోపా నాయక్ ఆధ్వర్యంలో ప్రారంభం.**
**గ్రామ అభివృద్ధికి మరో కీలక అడుగు.**
**బంగారి గూడెం సర్పంచ్ భుక్య మారోని గోపా నాయక్ తోనే గ్రామాభివృద్ధి సాధ్యం.**



**కురవి మార్చి 15 సామాజిక తెలంగాణ):**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంగారి గూడెం గ్రామ పంచాయతీలో గ్రామ అభివృద్ధికి సర్పంచ్ భుక్య మారోని గోపా నాయక్ తీసుకుంటున్న చర్యలు గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నాయి. ఆయన నాయకత్వంలో గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆదివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ భుక్య మారోని గోపా నాయక్ ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ భుక్య మారోని గోపా నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సమర్థవంతంగా వినియోగిస్తూ గ్రామంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధి అభివృద్ధి చెందేలా రహదారులు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. మనరేగా పథకం ద్వారా గ్రామంలోని కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ గోపా నాయక్ సేవా దృక్పథంతో పనిచేస్తూ గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా ముందుకు తీసుకెళ్తున్నారని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాలోత్ ప్రమీల గాంధీ నాయక్, పంచాయతీ కార్యదర్శి మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపేందర్, బండి శ్రీకాంత్ రెడ్డి, సక్రు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బంగారి గూడెం గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి సర్పంచ్ భుక్య మారోని గోపా నాయక్ చేస్తున్న కృషి అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు.

# కొత్తపల్లి లో ఘనంగా కాన్షీరామ్ జయంతి వేడుకలు.



**సామాజిక తెలంగాణ, మంచిర్యాల జిల్లా, భీమారం మండలం.**
భీమారం మండలం కొత్తపల్లి గ్రామంలో సామాజిక సంస్కర్త కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని సర్పంచ్ దుర్గం తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు కాన్షీరామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, బోగే రవీందర్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే శ్రీ విజయుడు , ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్



**సామాజిక తెలంగాణ పత్రిక మార్చ్ 15:**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో 4వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీమతి జి .సుజాత ప్రసాద్ ఆహ్వానం మేరకు నేడు అయిజ పట్టణ కేంద్రంలో ఎస్సీ కాలనీ లో జి ప్రసాద్ గారి స్వగృహం నందు వారి కుమారుడు అఖిల్ వెడ్స్ సంధ్య వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు , అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ , వైస్ చైర్మన్ మాల నర్సింహులు ,4వ వార్డ్ కౌన్సిలర్ జ్యోతి దేవరాజు ,మాజీ చైర్మన్ చిన్నదేవన్న , గజ్జి ఆనంద్ ,లెనిన్ బాబు , యోబు , అంజి బాబు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**మార్చి 15 సామాజిక తెలంగాణ వరంగల్ ప్రతినిధి మోమిన్**
గాంధీ భవన్‌లోని ప్రకాశం హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ పదవీ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య గారు ఎర్రబెల్లి స్వర్ణ గారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ... మహిళల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. మహిళలు రాజకీయాలు, సామాజిక రంగాల్లో మరింత చురుకుగా పాల్గొనేలా మహిళా కాంగ్రెస్ కీలక వేదికగా నిలుస్తోందన్నారు. ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతూ మహిళల సమస్యల పరిష్కారానికి బలమైన స్వరం అవుతారని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మహిళలను సంఘటితం చేసి పార్టీని మరింత బలపర్చడంలో మహిళా కాంగ్రెస్ ముందుండాలని సూచించారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ , మహిళా కాంగ్రెస్ నాయకురాలు సునీతా రావ్ , రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# మౌజం ఇమామ్లకు గౌరవ వేతనం కొరకు డిమాండ్.

**- మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్**



**శివ్వంపేట/ సామాజిక తెలంగాణ**
గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వస్తే మౌజాంమ్ మరియు ఇమామ్లకు 12 వేల రూపాయలు చొప్పున గౌరవ వేతనం పెంచి ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హామీ ఇచ్చింది మరి రెండు సంవత్సరాలు గడిచిన మరి ఇంతవరకు వారికి గౌర వేతనం పెంచలేదు మరి ఇప్పటికైనా వారిని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిందిగా శివంపేట మాజీ మండల ప్రజాపరిషత్తు కో ఆప్షన్ సభ్యులు ఎండి లాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత కెసిఆర్ గారి ప్రభుత్వం హయంలో ప్రత్యక్యా నిధులు కేటాయించి మసీదులు ఈద్గా వద్ద పరిశుభ్రత కలర్ టెంట్ శ్యామ్యాలు మంచినీరు త్రాగు నీరు సౌకర్యం స్పెషల్ ఫండ్స్ నిధులు కేటాయించడం జరిగింది మరి ఈ ప్రభుత్వం కూడా అదేవిధంగా కేటాయించాల్సిందిగా కోరుతున్నాను మరి అదే విధంగా పేద ముస్లిం ప్రజలకు రంజాన్ కిట్లు (దుస్తులు) ఇవ్వడం జరుగుతుండే మరి నేటికి 26వ రోజు రంజాన్ పండుగ మొదలై ఇంకా నాలుగు రోజులు అయితే పండగానే ఉన్నది మరి అధికారులు వెంటనే స్పందించి పేద ప్రజలకు రంజాన్ కిట్లు పంపిణీ ప్రతిక్య నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాను

# ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**ముఖ్య అతిధులుగా హాజరైన ఎంపి చామల ఎమ్మెల్యే కుంభం డిప్యూటీ తహసీల్దార్సఫియోద్దీన్**






**భువనగిరి,మార్చ్ 15సామాజిక తెలంగాణ**
భువనగిరి పట్టణంలోని వైయస్సార్ గార్డెన్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందు కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ సఫియొద్దీన్ ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రభుత్వం,ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన,కొనసాగుతుందని ప్రజా పాలనలో మైనార్టీలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. అదేవిధంగా ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫా,మరియు,బ్యాంకు లింకేజీ లేకుండా,వ్యక్తిగత రుణాలు అందజేయడం జరిగిందని.. తెలిపారు.అలాగే ఆత్మకూరు రెవెన్యూ,కార్యాలయానికి వచ్చే ప్రజలకు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం,అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న డిప్యూటీ తహెసిల్దార్ సఫియోద్దీన్ సేవలు భేష్ అని అభినందనలు తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు నిత్య అవసర సరుకులు అందజేత

**బి ఆర్ ఎస్ మండల ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి**



**శివ్వంపేట/సామాజిక తెలంగాణ**
శివ్వంపేట మండలం దొంతి గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు 99 రోజులు పూర్తయిన సందర్భంగా కీర్తిశేషులు బుద్ధుల చెన్నయ్య నాన్నజ్ఞాపకార్థం 10 వార్డు సభ్యులు మమత బిక్షపతి గ్రామపంచాయతీ కార్మికులకు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 9 వార్డు సభ్యులు పిట్ల కృష్ణ పుల్లగారి వినోద్ కుమార్ ఎండి కైఫ్ సోమగారి రమేష్ గ్రామ సిబ్బందిపాల్గొన్నారు

# కార్మిక చట్టాలను సవరణ చేసి కార్మికుల హక్కులను తుంగలో తొక్కుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**




**మహబూబాబాద్ మార్చి 15 సామాజిక తెలంగాణ):**
భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)రాష్ట్ర కమిటీ సమావేశం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆఫీసు లో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రాంసింగ్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్.కె మదార్ మాట్లాడుతూ కేంద్రంలో వరుసగా మూడవ సారి అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తూ కార్మికులకు తీవ్రనష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు పూనుకుంటుందని అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లు పూర్తిగా కార్పొరేట్ శక్తులకు, బడావ్యాపారస్తులకు అనుకూలంగా ఉన్నాయని,అంతేకాకుండా కార్మికుల శ్రమను పారిశ్రామిక వేత్తలకు, బడావ్యాపారస్తులకు, కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే విధంగా ఉన్నాయని అన్నారు. కార్మికులకు తీవ్రనష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా కార్మికలోకం ఎన్నో పోరాటాలు చేసి,ఎందరో కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని రద్దు చేసి పది గంటల పనిదినంగా చట్టాలను తీసుకువచ్చిందని అన్నారు. దేశంలో నలభై కోట్లకు పైగా ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధతతో కూడిన హక్కులు కల్పించాలని ఐఎఫ్టియు ఎన్నో సంవత్సరాలుగా అనేక రకాలుగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వాలు మాత్రం ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తుందన్నాయని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగ కార్మికులకు భద్రతతో కూడిన హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణం కార్మికులకు ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని,ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. హమాలీ కార్మికులకు భద్రతతో కూడిన హక్కులు కల్పించాలని అనేకసంవత్సరాలుగా కార్మికులు పోరాటాలు నిర్వహిస్తున్నారు అయినా ప్రభుత్వాలు హమాలీ కార్మికులకు ఎలాంటి హక్కులు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు. దేశానికి కర్షకులు, కార్మికులే వెన్నెముక అని చెపుతున్న ప్రభుత్వాలు మాటలకే పరిమితమై కర్షకులకు,కార్మికులకు తీవ్రనష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు,కర్షకుల ఎడల అనుసరిస్తున్న ద్వంద వైఖరిని విడనాడి,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి,కార్మికుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.లేనియెడల కార్మిక పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి.సహాయకార్యదర్శి గడ్డం నరసింహ.కోశాధికారి నక్క సురేష్.రాష్ట నాయకులు భూక్యా లింగ్యా.సావడి దుర్గాప్రసాద్.మూతి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కలు--2027కు సన్నాహాలు: శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

**మే 11 నుండి జూన్ 9 వరకు హౌస్ లిస్టింగ్ కార్యక్రమం.**
**ఫిబ్రవరి 2027లో రెండవ దశ జనాభా గణన.**
**మొబైల్ యాప్, వెబ్ పోర్టల్ ద్వారా డిజిటల్ విధానంలో సర్వే**





**మహబూబాబాద్ జిల్లా మార్చి 15 సామాజిక తెలంగాణ):**
జనాభా లెక్కలు--2027 నిర్వహణకు సంబంధించి అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ఆదివారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి జనాభా గణన చేపట్టాలని సూచించారు. జనాభా లెక్కల ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇండ్ల జాబితా తయారీ) మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. రెండవ దశ జనాభా గణన ఫిబ్రవరి 2027లో జరుగుతుందని చెప్పారు.
మార్చి 1, 2027 తేదీని జనాభా గణనకు సూచిక తేదీగా పరిగణిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రణాళికలను రూపొందించడానికి జనాభా గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ సారి దేశంలో మొదటిసారిగా జనాభా గణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్ మరియు వెబ్ పోర్టల్ ద్వారా ఈ సర్వేను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక పోర్టల్ను జనాభా గణన ప్రారంభానికి ముందు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి వల్లూరి శ్రీనివాసరావు, అధికారులు అశోక్, రామ్ దన్, జనాభా లెక్కల అధికారులు ఎ.ఆర్. యువేందర్ బాబు, భూక్యా రవి నాయక్, మహబూబాబాద్ మరియు తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేసే వారికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి ఎమ్మెల్యే తలసాని







**మార్చి 15 సనత్ నగర్ (సామాజిక తెలంగాణ)**
రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం సనత్ నగర్ లోని వినాయక గ్రౌండ్ లో టీమ్ కేర్ అండ్ షేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన వారిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, వాతావరణం లో మార్పులు, ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోని కారణంగా రకరకాల రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిలో అనేకమంది వారికి అవసరమైన రక్తం లభించక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఇలాంటి రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలు కాపాడిన వారవుతారని అన్నారు. ఈ శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసేమియా బాధితులకు ఉపయోగిస్తామని నిర్వాహకులు తెలిపారు. టీమ్ కేర్ అండ్ షేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు ఉంటాయని ప్రకటించారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని నిర్వాహకులు సురేష్ కు పిలుపునిచ్చారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ లను అందజేశారు. కార్యక్రమంలో అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ భూపాల్ రెడ్డి ,అనంత రెడ్డి, కరుణాకర్ రెడ్డి,కాసాని ప్రకాష్ గౌడ్, నితిపూడి శ్రీకాంత్, గోపిలాల్ చౌహాన్, కూతురు నరసింహ, కొత్తపల్లి అర్జున్ గౌడ్, రాజేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో సైబర్ మోసాల ముఠా బట్టబయలు 12 మంది అరెస్ట్




**(కరీంనగర్ జిల్లా బ్యూరో సామజిక తెలంగాణ పత్రిక)మార్చి-15**
జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలపై కట్టడి చేయడానికి పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ క్రాక్‌డౌన్"లో భాగంగా కరీంనగర్ నగరంలో భారీ సైబర్ మోసాల ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠాకు నాయకత్వం వహిస్తున్న ప్రధాన నిర్వాహకుడితో పాటు మొత్తం 12 మందిని అరెస్ట్ చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక సైబర్ కేసు దర్యాప్తులో ఈ ముఠా కార్యకలాపాలు వెలుగులోకి వచ్చినట్లు చెప్పారు. దర్యాప్తులో భాగంగా నిందితులు అమాయకుల పేర్లతో లేదా స్వయంగా వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, కరెంట్ ఖాతాలను తెరిపించి, వాటికి సంబంధించిన పాస్‌బుక్స్, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను సైబర్ నేరగాళ్లకు అందజేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఖాతాల ద్వారా మోసపోయిన బాధితుల డబ్బును బదిలీ చేసి ఉపసంహరించుకునే విధంగా ఈ ముఠా వ్యవహరించిందని సీపీ తెలిపారు. ఈ కేసులో ముదుగుంటి రాజేశ్వర్ రెడ్డి (22)ను ప్రధాన సూత్రధారిగా గుర్తించి అతనితో పాటు మరో 11 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. నందగిరి సాయి వర్ధన్, కాలిదాస్ కౌశిక్, ములంకుల రాజ్‌కుమార్, బండి సాయి కృష్ణ, అడవెల్లి సాయి కార్తిక్, మీర్ జామీ ఉద్దీన్, మహమ్మద్ జవాద్ ఖాన్, సర్దార్ దల్జీత్ సింగ్, పల్లెర్ల అజయ్, నిర్మల్ల శివ, దిద్ది సాయి చరణ్ లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరంతా కరీంనగర్ నగరం మరియు పరిసర ప్రాంతాలకు చెందిన వారేనని చెప్పారు. పోలీసుల దర్యాప్తులో ఈ ముఠా సభ్యులు కేవలం ఒక కేసులోనే కాకుండా కమిషనరేట్ పరిధిలోని పలు సైబర్ కేసుల్లో కూడా ప్రమేయం ఉన్నట్లు తేలిందని పేర్కొన్నారు. ముఖ్యంగా కరీంనగర్ టూ టౌన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లలో నమోదైన మొత్తం తొమ్మిది కేసుల్లో వీరి పాత్ర ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. నిందితుల వద్ద నుంచి బ్యాంక్ కిట్లు, కీలక పత్రాలు మరియు ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి మరింత దర్యాప్తు కొనసాగుతోందని సీపీ చెప్పారు. ఈ ముఠాను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి, ఎస్సైలు శ్రీనాథ్, పోచయ్య, సైబర్ క్రైమ్ ఎస్సై అనిల్ తదితర పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభినందించారు. అలాగే ఇతరుల కోసం బ్యాంక్ ఖాతాలు తెరవడం లేదా ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను తెలియని వ్యక్తులకు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, అలా చేస్తే సైబర్ నేరాల్లో భాగస్వాములుగా మారే ప్రమాదం ఉందని ప్రజలకు హెచ్చరించారు.

# నేడు రవీంద్రభారతిలో ప్రకృతే పండుగ కార్యక్రమం

## శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు




**హైదరాబాద్, మార్చి15, సామాజిక తెలంగాణ:**
రవీంద్రభారతిలో శ్లోక వాఙ్మయ ఫౌండేషన్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ప్రకృతే పండుగ కార్యక్రమానికి సంబంధించి బ్యానర్ను కార్యక్రమం ముఖ్య అతిథి జస్టిస్ బి చంద్రకుమార్ హైకోర్టు న్యాయమూర్తి (విశ్రాంత) ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు ఈ అంశంపై నేడు రవీంద్రభారతిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలు శ్లోక వాఙ్మయ ఫౌండేషన్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గూడూరు హరినాథ్ శ్లోకా వాఙ్మయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, డాక్టర్ టి సురేందర్ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ స్థాపకులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ లకావత్ సిల్మా నాయక్, ఎస్ మీడియా సీఈఓ నీలం సురేష్, సత్యనారాయణ, శ్రీలత రాణి, రామచంద్ర వర్ధన్, రిషి తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుడికి భక్తుడే ప్రీతిపాత్రుడు



**జహీరాబాద్, సామాజిక తెలంగాణ ప్రతినిధి, మార్చ్ 15:**
అనునిత్యం హరి నామాన్ని ఉచ్చరిస్తూ నిండు మనసుతో దైవాన్ని కొలిచే భక్తుడే దేవుడికి అత్యంత ప్రీతిపాత్రుడని హరేకృష్ణ మూమెంట్ జిల్లా బాధ్యులు శ్రీ గోకులేష్ ప్రభుజీ సెలవిచ్చారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని దత్తగిరి కాలనీలో పంచముఖి హనుమాన్ మందిరం లో ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో భక్తులను ఉద్దేశించి ప్రవచించారు. కర్మ యోగులు, ధ్యాన యోగులు, తపో యోగులు ఎంత సాధన చేసినప్పటికిని ఇంద్రియ నిగ్రహం పాటిస్తూ భక్తితో కొలిచే భక్తుడిని తన దాసుడిగా భగవంతుడు స్వీకరిస్తాడని చెప్పుకొచ్చారు. ప్రస్తుత తరుణంలో వివిధ దేశాల మధ్య ఆధిపత్య పోకడలు మితిమీరిపోయి పరస్పరం వినాశనాన్ని చవిచుస్తున్నాయని తద్వారా అనేక నష్టాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. జీవితంలో ఆనందాన్ని కోరుకోవడమే పరమావదిగా జీవించాలని, అయితే ఆది భక్తి లో మినహా మరెక్కడా లభించదని చెప్పారు. ఈ సందర్భంగా భక్తులు అడిగిన అనేక సమస్యలకు సావధానంగా సమాధానమిచ్చారు. ఇదే క్రమంలో జహీరాబాద్ పట్టణంలోని నగర సంకీర్తన బృందం 198 వారాలు పూర్తి చేసుకొన్నదని, వచ్చే నెల 5 న మహా నగర సంకీర్తన నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని సంగారెడ్డి జిల్లా హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ విభిషణ్ ప్రభుజీ భక్తులను ఆదేశించారు. ఆరోజు సాయంత్రం పట్టణంలోని వివిధ ప్రాంతాల మీదుగా మహా నగర సంకీర్తన నిర్వహిస్తూ రాధా కృష్ణుల ప్రతిమలను పల్లకిలో ఊరేగించి అభిషేకం చేయించడానికి కూడా చర్యలు తీసుకోవాలని స్థానిక హరేకృష్ణ మూమెంట్ బాధ్యులకు సూచించారు. అంతేకాకుండా ఆశ్రయ్ కార్యక్రమం కింద భక్తులను మరింత జాగృతం చేయడానికి గాను సీనియర్ గురువుల ద్వారా ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అంతకుముందు రసరమ్యకరమైన కీర్తనలు పాడుతూ భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. దత్తగిరి కాలనీలో ప్రధాన కూడలిలో నృత్యాలు చేస్తూ తన్మయ్యత్వం చెందారు. ఈ సందర్భంగా సూరంపల్లి సునీల్ కుమార్ భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ పల్లె సంకీర్తన అట్టహాసంగా జరిగింది.

# బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో తాజా కూరగాయల దుకాణం ప్రారంభం.



**బయ్యారం మార్చి 15 సామాజిక తెలంగాణ):**
బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో డాక్టర్ కృష్ణారెడ్డి ఆసుపత్రి ముందు గుగులోత్ శ్రీకాంత్ ఏర్పాటు చేసిన తాజా కూరగాయల దుకాణాన్ని ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన కూరగాయలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ దుకాణాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ పాల్గొని దుకాణాన్ని ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక యువకులు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఇలాంటి వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా కార్యదర్శి ములుకురి వీరారెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ సలహాదారు గుగులోత్ కిషన్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి జనార్ధన్, బీరెడ్డి శ్రీనివాస్, రిటైర్డ్ ఆర్మీ తుపాకుల సతీష్, కంబాల లింగయ్య, ఆదాం, వెంకన్న తదితరులు పాల్గొని శ్రీకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై దుకాణ ప్రారంభోత్సవాన్ని అభినందించారు. గ్రామ ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులో ఉండేలా సేవలు అందిస్తామని దుకాణ నిర్వాహకుడు గుగులోత్ శ్రీకాంత్ తెలిపారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో నిరుపేదల కళ్లల్లో వెలుగులు

## అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి

## గోపాల్ పేట పరిధిలోని ఏదుట్ల, పోలికపాడు, తాడిపర్తి గ్రామాల్లో లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ మార్చి (15):**
రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన గోపాల్ పేట మండలం లోని తాడిపర్తి పొలికపాడు ఏదుట్ల గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా తాడిపర్తి ఏదుట్ల, పోలికపాడు, గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం చేస్తున్న లబ్దిదారులకు ఎమ్మెల్యే తన స్వంత ఖర్చులతో నూతన వస్త్రాలు అందజేసి వారిని ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామల కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి పలు సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన లో కుల,మత భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో నిరుపేద ప్రజలకు స్వంత ఇల్లు ఉందన్న ధీమా వచ్చిందన్నారు. మేము పాలకులం కాదని ప్రజల సేవకులమని ఎలాంటి సమస్య, ఇబ్బందులు వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. అదేవిధంగా పోలికపాడు గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభం చేశారు, అంగన్వాడి భవనానికి భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పేరి లోకా రెడ్డి, నక్క బంగారయ్య, సునీత రాజ వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద సత్యశీల రెడ్డి, జైపాల్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నయన మనోహరంగా నగర సంకీర్తన



**జహీరాబాద్, సామజిక తెలంగాణ ప్రతినిధి,మార్చ్ 8:**
జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించిన 197 వ నగర సంకీర్తన నయన మనోహరంగా జరిగింది. జహీరాబాద్ పట్టణంలోని దత్తగిరి కాలనీలో శ్రీ కృష్ణ కీర్తనలతో శోభాయాత్ర జరిపిన అనంతరం ఆ కాలనీలో లోని పంచముఖి హనుమాన్ మందిరంలో శ్రీ రామ, శ్రీ కృష్ణ, పాండురంగస్వామి,వీర హనుమాన్ కీర్తనలు ఆలపించారు. సంకీర్తన బృందం ఆలపించిన కీర్తనలకు భక్తులు తన్మయత్వంతో నృత్యం చేశారు. సాంప్రదాయ దుస్తులను ధరించి, నుదుటన తిలకం దిద్దుకున్న భక్తుల శోభాయాత్ర మూలంగా దత్తగిరి కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా చిన్నారులు చేసిన భక్తి కేరింతలు కన్నుల విందు చేసింది. ఈ సందర్భంగా స్థానిక ఆశీర్వాద్ గ్రానైట్ అండ్ మార్బుల్స్ యజమాని షిర్వి కైలాష్ ప్రసాద వితరణ జరిపారు. హుగ్గెల్లి లోనూ ఘనంగా పల్లె సంకీర్తన జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. గ్రామస్థులంతా సాంప్రదాయ దుస్తులు ధరించి కృష్ణ భక్తి గీతాలను ఆలపిస్తు శోభయాత్ర జరిపారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం శోభయాత్ర ప్రారంభమై గ్రామ ప్రధాన కూడళ్ళ మీదుగా జాతీయ రహదారిని చేరుకొంది.

www.samajikatelanganadaily.in APTEL/2011/39851
సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
సోమవారం 16-3-2026

## ఎస్సీ-ఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించాలి

**-ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**





(కరీంనగర్ జిల్లా బ్యూరో సామజిక తెలంగాణ పత్రిక)మార్చి-15

ఎస్సీ,ఎస్టీ వర్గాల సంక్షేమానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పని చేయాలని రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు.ఆదివారం ప్రైవేట్ కార్యక్రమం కోసం కరీంనగర్‌కు విచ్చేసిన ఆయనకు నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఇన్‌చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుపతిరావు, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి విజయపాల్ రెడ్డి,ఇన్‌చార్జి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దివాకర్ రావు తదితర అధికారులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ వర్గాల సంక్షేమం,అమలు చేస్తున్న పథకాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎస్సీ,ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుపతిరావు,జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి విజయపాల్ రెడ్డి,ఇన్‌చార్జి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దివాకర్ రావు తదితరులు ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు.'

## రిటైర్డ్ ఐఏఎస్ డా అశోక్‌కు జన్మదిన శుభాకాంక్షలు..



కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

హైదరాబాద్ బేగంపేటలోని ఐఏఎస్ ఆఫీసర్స్ భవనంలో రిటైర్డ్ ఐఏఎస్ డా అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ యూనియన్ కో ప్రెసిడెంట్ జన్ను సత్యనారాయణ పూల బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రలకు చెందిన ప్రముఖ ఐ ఏ యెస్ ,ఐ పి యెస్ అధికారులు ప్రముఖులు తో పాటు ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిహెచ్ రామారావు, మురళి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పబ్లిక్ సెక్టార్ ఉద్యోగస్తుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి:- జన్ను సత్యనారాయణ.



కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

తెలంగాణ రాష్ట్రంలోని పబ్లిక్ సెక్టార్ ఉద్యోగస్తుల సమస్యలను అసెంబ్లీలో చర్చించాలని పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ యూనియన్ లీడర్ జన్ను సత్యనారాయణ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ రవితోపాటు తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ వి రామారావు,తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం రాష్ట్ర మీడియా సెల్ ప్రెసిడెంట్ ఎర్ర యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## దోమ మండలంలో వివిధ పనులకు శంకుస్థాపన చేసిన

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



సామాజిక తెలంగాణ దోమ మండలం మార్చి15

దోమ మండల పరిధిలోని పెద్దతండాలో 5లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడేలా సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని గొట్లచెల్కతండాలో నూతనంగా నిర్మించిన స్కూల్ కాంపౌండ్ వాల్‌ను, దిర్సంపల్లి గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదుల భవనాలను, నూతన సిసి రోడ్లను, బట్ల చందరం గ్రామంలో నూతన స్కూల్ కాంపౌండ్ వాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ కు అపూర్వ ఆదరణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూదలపు సాయిబాబా చౌదరి.

కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

కేపిహెచ్బి కాలనీ సిక్స్త్ పేస్ సీనియర్ సిటిజన్ బిల్డింగ్ నందు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో కెపిహెచ్బి కాలనీ కీర్తిశేషులు మందలపు రోజా రాణి జ్ఞాపకార్థం రోజా రాణి భర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరానికి సుమారుగా 300 మంది స్త్రీ పురుషులు పాల్గొని స్క్రీనింగ్ చేయించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత ఒకటిన్నర సంవత్సరంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సహకారంతో కేపీహెచ్బీ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఎన్నో మెడికల్ క్యాంప్ నిర్వహించారని ప్రజా ఆరోగ్య విషయంలో ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు క్యాన్సర్ మహమ్మారి పెద్ద ఎత్తున విరుచుకుపడుతుందని



దానిని అరికట్టాలంటే ప్రాథమికంగా క్యాన్సర్ క్లీనింగ్ ద్వారా తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు రాబోయే రోజుల్లో కూకట్పల్లి నియోజకవర్గం అంతట బసవతారకం వారి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించే విధంగా చర్యలు తీసుకుంటారని తెలియజేశారు, ఈ సందర్భంగా సాయిబాబు చౌదరి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారి పెరుగుతుందని ,మారుతున్న మన జీవన విధానాల వల్ల ప్లాస్టిక్ మన జీవితంలో భాగం అయినందువల్ల క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తుందని, దానిని నివారించాలి అంటే స్క్రీనింగ్ ద్వారా మనం ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని ఒకవేళ క్యాన్సర్ లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే డాక్టర్ సూచనల మేరకు మందులు వాడితే తగ్గిపోతుందని అంతేకాకుండా, క్యాన్సర్ రాకుండా 15 సంవత్సరాల వయసు నుంచి 35 సంవత్సరాల వయసు వరకు ప్రివెంటు వ్యాక్సిన్స్ ఉన్నాయని అవి వేయించుకోవడం ద్వారా గా క్యాన్సర్ రాకుండా అరికట్టవచ్చని ప్రతి వ్యక్తి అవేర్నెస్ ద్వారా క్యాన్సర్ని అరికట్టవచ్చని సాయిబాబా చౌదరి తెలియజేశారు కార్యక్రమంలో సిక్స్త్ ఫ్లేస్ సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి, సుబ్బరాజు , లక్ష్మీ రెడ్డి గారు మాట్లాడుతూ సాయిబాబా చౌదరి సమాజ హితమైన కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు ఎల్లవేళలా ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు విజయ్ కుమార్ చౌదరి, రామారావు, కోటేశ్వరరావు, అప్పారావు, సాంబశివారెడ్డి, భానుమతి , తిరుమలమ్మ, రామకృష్ణ, బివి సుబ్బరాజు, బోస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు,కాజా నవీన్, చిలుకూరి గోవిందరాజు, రామ్, గంగాధర్, దత్తు, నైన్ యాడ్స్ లక్ష్మణ్, లెక్చరర్ శ్రీనివాస్, జయప్రకాష్, శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనాథ్, తేజ, తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యం

**- రొయ్యూరు సర్పంచు కావిరి అర్జున్**

ఏటూరునాగారం/సామాజిక తెలంగాణ న్యూస్ /మార్చి15

గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని రొయ్యూర్ సర్పంచ్ కావిరి అర్జున్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏటూరునాగారం మండలంలోనీ రొయ్యూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచు కావిరి అర్జున్ మాట్లాడుతూ గ్రామాలు,పరిశుభ్రంగా



ఉండేందుకు పారిశుధ్య కార్మికులు నిరంతరం కష్టపడుతున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే నిజమైన సేవకులు పారిశుధ్య కార్మికులేనని కొనియాడారు. సమాజ ఆరోగ్యం, పరిశుభ్రత కోసం వారు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో పారిశుధ్య కార్మికుల సేవలు మరింత కీలకమని అన్నారు. సమాజం వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ కావిరి అర్జున్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రాపాల్గొన్నాస్థానికులు గ్రామ సిబంది కారోబార్ గజ్జల శంకర్ ఆకుదారి రమేష్ డోంగిరి రాంబాబు మంతెన గట్టయ్య సిక్కల వరలక్ష్మి ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండగొర్ల తిరుపతి గజ్జల అంకుల్ మాజీ వార్డు సభ్యులు కొండగొర్ల నరసింములు ఆశవర్కర్లు రాజాలక్ష్మి రమాదేవి గ్రామస్తులు సోదరి సుధాకర్ మూలకాల సాంబయ్య మోతే బాబు కొయ్యల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి ఈద్ ముబారక్ తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవులపల్లి రవి కిరణ్

మార్చి 15 ఎస్ ఆర్ నగర్ (సామాజిక తెలంగాణ)

రంజాన్ సందర్భాన్ని పురస్కరించుకొని బీకేగూడలో మసీదు ప్రాంగణంలో డాక్టర్ కోటా నీలిమ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవులపల్లి రవికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందును నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు రాహుల్ హాజరయ్యారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూరాలు పండ్లను తినిపించారు ముస్లిం సోదరులు రాహుల్ దేవులపల్లి రవికిరణ్ కు శాలువాలతో ఘనంగా సన్మానించారు దేవులపల్లి రవి కిరణ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయటం మాకు చాలా సంతోషాన్నిచ్చిందని ఈ కార్యక్రమంలో సుమారు 600 మందికి పైగా పాల్గొన్నారు తెలిపారు, ఈ




సందర్భంగా దేవలపల్లి రవి కిరణ్ మాట్లాడుతూ ముందుగా అందరికీ ఈద్ ముబారక్ తెలిపారు ముస్లిం మైనారిటీలకు ఎటువంటి కష్టం వచ్చినా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని డాక్టర్ కోటా నీలిమ సనత్ నగర్ నియోజకవర్గం ప్రజలను తన సొంత కుటుంబం లాగా చూసుకుంటుందని కులమతాలకు తావు లేకుండా అందరూ ఒక తాటిపై ఉండాలనేదే ఆమె కోరికని అన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 600 మందికి పైగా ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషం ఇచ్చిందన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేకే, గోదాస్ నవీన్ కుమార్, వినోద్ కుమార్, బ్రహ్మయ్య, బాబురావు, మోహన్ దివాకర్, ముత్తు, కాంగ్రెస్ సీనియర్ మహిళలు అనిత, అండాలు, దేవి, కమర్, అశ్విని ఎండి యూసఫ్ ఉద్దీన్ ఖాద్రి , బికె కూడా ముస్లిం బస్తి ప్రెసిడెంట్ ఎండి నజీర్ ఉద్దీన్ ఖాద్రి, ఎండి ఫరీద్ దిన్ అర్ఫత్, ఎండి షబ్బీర్ అలీ సయ్యద్ మోహసిన్, షేక్ ఇంతియాజ్, ఎస్ ఎం షరీఫ్ ఉద్దీన్ అజీమ్,

## నయన మనోహరంగా నగర సంకీర్తన

జహీరాబాద్,
సామజిక తెలంగాణ ప్రతినిధి,మార్చ్ 8:

జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిర్వహించిన 197 వ నగర సంకీర్తన నయన మనోహరంగా జరిగింది. జహీరాబాద్ పట్టణంలోని దత్తగిరి కాలనీలో శ్రీ కృష్ణ కీర్తనలతో శోభాయాత్ర జరిపిన అనంతరం ఆ కాలనీలో లోని పంచముఖి హనుమాన్ మందిరంలో శ్రీ రామ, శ్రీ కృష్ణ, పాండురంగస్వామి,వీర హనుమాన్ కీర్తనలు ఆలపించారు. సంకీర్తన బృందం ఆలపించిన కీర్తనలకు భక్తులు తన్మయత్వంతో నృత్యం చేశారు. సాంప్రదాయ దుస్తులను ధరించి, నుదుటన తిలకం దిద్దుకున్న భక్తుల శోభాయాత్ర మూలంగా దత్తగిరి కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా



చిన్నారులు చేసిన భక్తి కేరింతలు కన్నుల విందు చేసింది. ఈ సందర్భంగా స్థానిక ఆశీర్వాద్ గ్రానైట్ అండ్ మార్బుల్స్ యజమాని షిర్వి కైలాష్ ప్రసాద వితరణ జరిపారు. హుగ్గెల్లి లోనూ ఘనంగా పల్లె సంకీర్తన జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. గ్రామస్థులంతా సాంప్రదాయ దుస్తులు ధరించి కృష్ణ భక్తి గీతాలను ఆలపిస్తు శోభయాత్ర జరిపారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం శోభయాత్ర ప్రారంభమై గ్రామ ప్రధాన కూడళ్ళ మీదుగా జాతీయ రహదారిని చేరుకొంది.